


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 13 సెప్టెంబర్ 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 212




# జయహో అమరావతి

- మహాపాదయాత్రలో కదంతొక్కిన రాజధాని రైతులు
- అమరావతి టూ అరసవిల్లి యాత్రకు శ్రీకారం
- అడుగడుగునా నీరాజనాలు పలికిన ప్రజలు
- పూలుచల్లుతూ, హారతులిస్తూ ఘనస్వాగతం
- ఉద్యమకారులకు ప్రధాన రాజకీయపక్షాల సంఘీభావం

4
5.6 లో..

# మహాపురుషుడి మైలురాళ్లు



## కల్వకుర్తి

మహబూబ్ నగర్ జిల్లాలో
4 లక్షల ఎకరాలకు సాగు నీరు
అందించడం కోసం 1984లో
కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు
శంకుస్థాపన చేసిన
రైతు బాంధవుడు
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

# మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ

## మొదటిసారి ముఖ్యమంత్రిగా...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా
1995 సెప్టెంబర్ 1న బాధ్యతలు చేపట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్







# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 10-01-2019
స్థలం : శ్రీకాకుళం జిల్లా, ముగింపు సభ
హామీ : పథకాల కోసం ఎవరి చుట్టూ తిరగకుండా, లంచం ఇవ్వకుండా అందిస్తాం.

90

95% హామీల అమలు అంటే ఇదేనా?



గ్రామస్థాయిలో నవరత్నాలను ప్రతి పేదవాడి ఇంటికి చేరుస్తాం. నవరత్నాల్లో ప్రకటించిన పథకాలే కాకుండా రేషన్ బియ్యం కూడా నేరుగా లబ్ధిదారుడి ఇంటికి డోర్ డెలివరీ చేస్తాం. నవరత్నాల్లో పథకాల కోసం లబ్ధిదారులు ఎవరి చుట్టూ తిరగనవసరం లేకుండా, ఎవరికీ లంచం ఇవ్వకుండా నేరుగా ఆ లబ్ధిదారుడి ఇంటికి పథకాలు వచ్చేలా చేస్తామని హామీ ఇస్తున్నా

నేడు

రేషన్ కార్డు నుంచి ఇంటి స్థలం వరకు వాలంటీర్, వైసీపీ శ్రేణులకు లంచం ఇవ్వకుండా ప్రభుత్వ పథకాలు మంజూరు లేదు.

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# జయహో... అమరావతి!



- మహాపాదయాత్రలో కదంతొక్కిన రాజధాని రైతులు
- అమరావతి టు అరసవిల్లి యాత్రకు శ్రీకారం
- అడుగడుగునా నీరాజనాలు పలికిన ప్రజలు
- పూలుచల్లుతూ, హారతులిస్తూ ఘనస్వాగతం
- ఉద్యమకారులకు ప్రధాన రాజకీయపక్షాల సంఘీభావం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగనిరీతిలో సాగుతున్న అమరావతి రైతుల ఉద్యమం వెయ్యిరోజులు పూర్తయ్యాక సరికొత్త మలుపు తీసుకుంది. అమరావతి నుంచి అరసవెల్లి మహాపాదయాత్ర జయహో అమరావతి అంటూ ఉద్యమకారుల రణన్నినాదాల మధ్య సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. న్యాయస్థానం నుంచి దేవస్థానం పేరుతో తొలివిడతలో అమరావతి నుంచి తిరుపతివరకు చేపట్టిన పాదయాత్రపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపినప్పటికీ విజయవంతంగా పూర్తిచేసి అమరావతి రైతులు ప్రజలకు తమ గళాన్ని విన్పించారు. అమరావతి రైతుల మహోద్యమం 1000రోజులు అయిన సందర్భంగా అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగించాలని కోరుతూ అమరావతి పరిరక్షణ సమితి, అమరావతి రైతు జేఏసి సముక్తంగా నిర్వహిస్తున్న అమరావతి టు అరసవెల్లి మహాపాదయాత్ర సోమవారం ఉదయం వెంకటాపాలెంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వరుని దేవస్థానం నుంచి ప్రారంభమైంది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత వందలాది మంది రైతులు... రాష్ట్రం నలుమూలలల నుంచి వచ్చిన మద్దతుదారులు వెంటరాగా పాదయాత్ర ప్రారంభించారు. ఆలయంలో పూజలు నిర్వహించిన తర్వాత పాదయాత్రలో పాల్గొన్న రైతులు, మహిళలు, అమరావతి జేఏసీ నేతలు పాదయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిర్మించిన శ్రీ ఏడుకొండల వెంకటేశ్వరుని ఏడు గుర్రాల రథంతో వెంకటపాలెం చేరుకున్నారు. యాత్ర ప్రారంభంలో పాదయాత్ర బృందానికి వెంకటపాలెం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పాదయాత్ర రథానికి 101 గుమ్మడికాయలు కొట్టి యాత్రకు శ్రీకారం చుట్టారు రాజధాని ప్రాంత మహిళలు. పాదయాత్ర వెంకటపాలెం నుండి మొదలై కృష్ణాయపాలెం, పెనుమాక, యర్రబాలెం మీదుగా రాత్రికి మంగళగిరి చేరుకుంది. యాత్రకు దారి పొడవునా రాజధాని ప్రాంతల రైతులు ఘనస్వాగతం పలుకుతూ హారతులలిచ్చారు. పూలతివాచీపై పాదయాత్ర చేస్తున్న రైతులను నడిపించి వారిలో స్ఫూర్తి నింపారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ నినాదం యాత్ర మార్మోగింది. రాష్ట్రాభివృద్ధిలో అమరావతి ఒక చారిత్రక కట్టడంగా నిలిచిపోతుందని, ప్రభుత్వం కావాలనే ఉద్దేశపూర్వకంగా రాజధాని నిర్మాణాన్ని అడ్డుకుంటోందని అమరావతి రైతులు ఆరోపించారు. మూడు రాజధానుల పేరుతో ఐకమత్యంగా ఉన్న రాష్ట్ర ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు చేస్తున్న శాంతియుత యాత్రను రాష్ట్రమంత్రులు దండయాత్రగా మాట్లాడడం, యాత్రపై విషప్రచారం చేయడం సరైనది కాదన్నారు. రాష్ట్ర ప్రజలకు రాజధాని అవశ్యకతను తెలియజేయడం, రాజధాని ప్రాంత రైతుల కష్టాన్ని వివరించడమే ప్రధానోద్దేశంగా యాత్ర జరుగుతుందని అమరావతి పరిరక్షణ సమితి నేతలు తెలిపారు. యాత్ర ప్రారంభం సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నేతలు రైతులకు మద్దతుగా నిలచి పాదయాత్రలో పాల్గొన్నారు. రాష్ట్రానికి దిక్సూచిగా నిలిచి రాజధాని కోసం పోరాడుతున్న అమరావతి ప్రాంత రైతులకు నేతలు తమ సంఘీభావాన్ని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నేత కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి, ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, బిజెపి నేతలు కామినేని శ్రీనివాస్, పాతూరి నాగభూషణం, తెలుగుదేశం నేతలు దేవినేని ఉమా మహేశ్వరరావు, నక్కా ఆనందబాబు, ఎంపీ మాగంటి బాబు, టిడిపి నేతలు చింతమనేని ప్రభాకర్, గద్దె అనురాధ, తంగిరాల సౌమ్య, ఎమ్మెల్సీ అశోక్ బాబు, జనసేన నేత బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, నాయకులు బాబూరావు, పాటు ప్రత్యేక హోదా సాధనసమితి నాయకులు చలసాని శ్రీనివాసారావు, వివిధ ప్రజాసంఘాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండునెలలపాటు సాగనున్న పాదయాత్ర

అమరావతి నుంచి అరసవిల్లి వరకు నిర్వహించే రాజధాని రైతుల మహా పాదయాత్ర 900 కి.మీకు పైగా సాగనుంది. నవంబర్ 11న శ్రీకాకుళంలోని అరసవల్లిలో భారీ బహిరంగసభతో యాత్ర ముగుస్తుంది. అమరావతి రైతుల ఉద్యమానికి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా మహాపాదయాత్ర 2.0 ప్రారంభించారు. రాష్ట్రంలోని 12 పార్లమెంట్ నియోజకవర్గాలు, 45 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా యాత్ర కొనసాగనుంది.




## రెండోరోజు పాదయాత్ర ఇలా...!

అమరావతి రైతుల మహాపాదయాత్ర రెండురోజైన మంగళవారం ఉదయం 7:30 గంటలకు మంగళగిరిలో వైష్ణవి కళ్యాణమండపం నుంచి ప్రారంభమవుతుంది. మంగళగిరి పట్టణం గౌతమ బుద్ధ రోడ్డునుంచి సీతారామకోవెల, మెయిన్ బజార్, శ్రీలక్ష్మి నరసింహస్వామివారి దేవస్థానం, ద్వారకానగర్, రాజీవ్‌సెంటర్, ఫ్లైఓవర్, పెదవడ్ల పూడి, దేవేంద్రపాడు మీదుగా దుగ్గిరాల చేరుకుంటుంది.

## అమరావతి రైతులకు ఉద్యమాభినందనలు

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



రాజధానిని కాపాడుకుని, రాష్ట్రాన్ని రక్షించుకుందామనే లక్ష్యంతో మొదలైన అమరావతి ఉద్యమం మహోద్యమమై వైకాపా విద్వేష పాలకులకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మహాపాద యాత్ర 2.0 ప్రారంభమైన సందర్భంగా లోకేష్ సందేశమిస్తూ ఓర్పు, సహనంతో వెయ్యి రోజులుగా పోరాటం కొనసాగిస్తున్న అమరావతి రైతులు, యువత, మహిళలకు ఉద్యమాభివందనాలు తెలియజేశారు. నాడు మీ త్యాగంతో అమరావతికి పునాదులు పడ్డాయి. నేడు మీ పోరాటంతో నవ్యాంధ్ర రాజధానిగా అమరావతి చిరస్థాయిగా నిలుస్తుంది. ఫ్యాక్షన్ పాలనలో నిర్బంధాలు, అక్రమకేసులు, దాడులు, విద్వేష విషప్రచారాల్ని ఎదురొడ్డి అమరావతి నుంచి తిరుపతికి పాదయాత్ర చేసిన మీ ధైర్యానికి నా సలామ్. అఖిల పక్షాల అండతో, అన్ని ప్రాంతాల ప్రజల ఆశీస్సులతో అమరావతి నుంచి అరసవల్లి వరకూ ఆరంభించిన మహాపాదయాత్ర దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షిస్తున్నానని, అమరావతిదే అంతిమ విజయమని పేర్కొన్నారు.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా!






























# అరసవెల్లి పాదయాత్రకి బ్రహ్మరథం



# పెంపుడుకుక్కల మొరుగుడుకు భయపడం తోపుదుర్తీ!

- ఏ ఆధారంతో సునీతమ్మపై విషపురాతలు రాయించావ్?
- నీ భారతమ్మ నీతిమంతురాలా... ప్రకాష్‌రెడ్డీ?
- నీలాంటి వారిపై కేసులు పెట్టాల్సి వస్తే స్టేషన్లు సరిపోవు
- బాబాయిని చంపేసి నారాసుర రక్తచరిత్ర అని రాసిందెవరు?
- 420లు, బ్రోకర్లు, వీధిరౌడీలకు మేం భయపడే రకం కాదు



ED SHOWS JAGAN WIFE ACCUSEI
IN BHARATHI CEMENTS HAWALA

DC CORRESPONDENT
HYDERABAD, AUG. 9

In a major development in the il gal investments case of YSR Con; ess president Y.S. Jagan Moh. Reddy, the Enforcement Directoi te has shown Ms Y.S. Bharathi, \ fe of Y.S. Jagan Mohan Reddy, an accused in the Raghuram (Bh: athi) Cements case in the ch: gesheet filed before the Special C court of the city.

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అనంతపురం)


రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలుగు దేశం సోషల్ మీడియాపైనే, పార్టీ అధికారిక ఈ-పేపర్ చైతన్యరథంపైన సోమవారం విషం చిమ్మారు. తప్పుడు రాతలపై తాము పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తున్నామని, తనమీద పిచ్చిరాతలు రాస్తే ఊరుకునేదిలేదని అంటూ ఏదోపీకుతానని అంటున్నారు. అనంతపురంలో ఒక వీధిరౌడీ స్థాయినుంచి సెటిల్మెంట్లు, హత్యారాజకీయాలతో ఈరోజు వెయ్యికోట్లకు పడగలెత్తిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పెంపుడుకుక్కలకు, కొడాలి నాని లాంటి బ్రోకర్లకు చైతన్యరథం భయపడబోదని తొలుత చెప్పదలుచుకున్నాం. తాను సచ్చీలుడనని చెబుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వాడుతున్న వల్గర్ లాంగ్వేజి చూస్తేనే ఆయన చేసే రాజకీయం ఎలా ఉంటుందో ఈపాటికే రాష్ట్రప్రజలకు అర్థమై ఉంటుంది. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవిస్తూ ముందుకు సాగుతుంది. అనంతపురం మేధావులు, జర్నలిస్టులతో ఒక బహిరంగ వేదిక ఏర్పాటుచేస్తే నీ బండారం మొత్తం బయట పెట్టడానికి చైతన్యరథం సిద్ధంగా ఉంది. ఇదే సమయంలో మేం అడిగే కొన్ని ప్రశ్నలకు పిచ్చికుక్కలా వాగుతున్న ప్రకాష్ రెడ్డి సమాధానం ఇచ్చి తీరాల్సిందే.

## బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా?

టిడిపి ప్రభుత్వ హయాంలో మీ టిష్యూ పేపర్ సాక్షిలో మంత్రిగా ఉన్న పరిటాల సునీతమ్మపై నువ్వు, నీ 420 ముఖ్యమంత్రి కలిసి ఏం రాతలు రాయించావో ఒకసారి గుర్తుకు తెచ్చుకో. నీ ప్రోద్బలంతో మీ నీలిమీడియా సాక్షిలో రాయించిన రాతలకు నీ మాదిరి మేం కూడా స్పందిస్తే ఈరోజు నీ పరిస్థితి వేరేలా ఉండేది. సునీతమ్మను అవినీతిపరురాలిగా చిత్రీకరిస్తూ నువ్వురాయించిన రాతల్లో ఒక్కటైనా ఈరోజువరకు నిరూపించగలిగావా? నువ్వు చేసిన ఆరోపణలకు, నువ్వు వాగే వాగుడుకు నీపై ఎన్ని కేసులు నమోదు చేయాలి? ఎన్నేళ్లు జైలు శిక్ష వేయాలి. ఎస్... ఇప్పుడు చెబుతున్నాం. మేం ఆధారాలతో సహా నువ్వు చేసిన ఆరోపణలను అనంతపురం నడిబొడ్డున నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాం. నీకు దమ్ముంటే నువ్వు, నీ నీలిమీడియా మాపై చేసిన ఆరోపణలు నిరూపించండి. లేకపోతే బహిరంగంగా క్షమాపణలు చెప్పండి. అంతేగానీ అది పీకుతాం... ఇది పీకుతామని సొల్లు వాగుడు వాగొద్దు... మూడేళ్లుగా నీ 420 ముఖ్యమంత్రే మమ్మల్ని ఏమీ పీకలేకపోయారు. నీలాంటి పెంపుడుకుక్కలకు మేం భయపడతామా ప్రకాష్ రెడ్డీ? మేం తెలుగుదేశం పార్టీ సైనికులం... ఉస్కో అంటే పారిపోవడానికి, భయపడటానికి నీలాంటి వీధికుక్కలం కాదు.

## మేం పెట్టలేమా మీ భారతిరెడ్డిపై కేసులు?

కేవలం ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం అత్యంత కర్కశంగా బాబాయిని బాత్రూమ్‌లో చంపేసి ఆ నెపాన్ని మాపై పెట్టిన నీ సాక్షి యజమాని భారతీరెడ్డిపై ఎటువంటి కేసులు అప్లికబుల్ అవుతాయో ఒకసారి నీ ఎ1 దగ్గరకు వెళ్లి తెలుసుకో. ఈ కేసులో సిబిఐ కనుక సరిగ్గా విచారణ జరిపితే ఎ1, ఎ2లుగా ఎవరు ఉంటారో ఒకసారి తెలుసుకో. చివరకు కేసునమోదుచేసిన సిబిఐ అధికారులపై కూడా కేసులు పెట్టి వేధించేస్థాయికి మీరు వెళ్లారు. హత్య చార్జిషీటులో ఉన్నదంతా మీ ముఖ్యమంత్రి బంధువులు, కుటుంబసభ్యులైతే అత్యంత దారుణంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మచ్చలేని నేత చంద్రబాబునాయుడు చేతిలో కత్తిపెట్టి నారాసుర రక్త చరిత్ర అని ఫుల్ పేజీలో తప్పుడు రాతలు రాశారు. ఈ రాతకు సాక్షి యజమాని భారతిరెడ్డికి ఎన్నేళ్లు శిక్ష వేయాలి? ఎన్ని కేసులు పెట్టాలి? మా యువనేత లోకేష్ విశాఖ ఎయిర్ పోర్టుకు వెళ్లినపుడల్లా లక్షల్లో స్నాక్స్ తిని ప్రభుత్వంనుంచి బిల్లులు చెల్లించారని కనీసం 1శాతం నిజం కూడా లేకుండా పూర్తిగా తప్పుడు కథనాలు ప్రచురించి క్యారెక్టర్ ఎసాసినేషన్‌కు పాల్పడ్డారు. దీనికి ఎన్నేళ్లు శిక్ష విధించాలి? ఈరోజు మీ సోషల్ మీడియా ఇన్ చార్జి గుర్రంపాటి దేవేందర్ రెడ్డితో సహా మీపార్టీలో పెద్దమనుషులుగా చెలామణీ అవుతున్నవారందరి కోసం సిబిఐ ఇప్పటికీ వెదుకుతూనే ఉంది. ఏ ఆధారాలతో ఇటువంటి రాతలు రాశారో మీ సాక్షి యజమాని భారతీరెడ్డి సాక్ష్యాధారాలతో రావాలి. భారతమ్మ ఎంతో కష్టపడి ఉన్నత స్థానానికి చేరారని నువ్వు అంటున్నావు.




గతనెల 9వ తేదీన భారతి సిమెంట్స్ అక్రమాస్తుల కేసులో ఆమె పేరును కూడా ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ చేర్చినట్లు మీ అనుంగు ఆంగ్ల దినపత్రిక డక్కన్ క్రానికల్ లో వార్త ప్రచురితమైంది. పిల్లి పాలు తాగుతూ లోకం చూడలేదనుకునే భ్రమలో మీ జె-గ్యాంగ్ ఉంది. చైతన్యవంతులైన ఆంధ్రప్రదేశ్ ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారు. మీకు వ్యతిరేకంగా తీర్పులు చెప్పిన జడ్జిలపై కూడా తప్పుడు రాతలు రాసిన చరిత్ర మీది. నలభై సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన పార్టీ తెలుగుదేశం. నీలాంటి వీధిరౌడీలు, నీలిమీడియాకు తెలుగుదేశం కేడర్ భయపడదు. అవినీతి, దోపిడీ పాలకులపై తెలుగుదేశం పార్టీ వెన్నుచూపకుండా నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉంటుంది.

# జాతీయం
NATIONAL NEWS



## వారణాసి కోర్టులో హిందువుల పిటిషన్ స్వీకరణ

◆ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించనున్న మసీదు కమిటీ ◆ జ్ఞానవాపి మసీదులో హిందూ దేవతల వివాదం

వారణాసి: వారణాసిలోని కాశీవిశ్వనాథ్ దేవాలయం సమీపంలోని జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలోని హిందూ దేవతలను పూజించేందుకు అనుమతి కోరుతూ అయిదుగురు మహిళలు గతంలో దాఖలు చేసిన పిటిషన్ వారణాసి జిల్లా అండ్ సెషన్స్ కోర్టు విచారణకు స్వీకరించింది. ఆ మహిళల పిటిషన్‌కు విచార ణార్హతలేదని అంజుమన్ ఇస్లామియా మసీదు కమిటీ వేసిన పిటిషన్‌ను వారణాసి కోర్టు సోమవారం కొట్టివేసింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. సెషన్స్ కోర్టు తీర్పును సవాలుచేస్తూ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లనున్నట్లు మసీదు కమిటీ తెలిపింది.

జ్ఞానవాపి మసీదు కేసు కోర్టు విచారణ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని అన్ని సున్నిత ప్రాంతాలలో ఆదివారమే పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం చేశారు. పోలీస్ పెట్రోలింగ్ కొనసాగించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని మత పెద్దలు ప్రకటనలు కూడా జారీ చేసినట్లు ఏడీజీ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. వారణాసిలో ఆదివారం నుంచి నిషేధ ఉత్తర్వులు అమల్లోకి తెచ్చారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. రెండు వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలలో అదనపు పోలీసు బలగాలు మోహరించాయి. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే లక్నోలోని ఓల్డ్ సిటీ ప్రాంతంలో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో హిందు దేవతా విగ్రహాలు బయటపడ్డాయని, శృంగార గౌరీ మాత విగ్రహానికి పూజలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని అయిదుగురు మహిళలు కోర్టును ఆశ్రయించారు. ఆ మహిళల పిటిషన్‌కు విచారణ అర్హత లేదని మసీదు కమిటీ కోర్టులో సవాల్ చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ అంశాన్ని జిల్లా కోర్టు విచారణకు స్వీకరించింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలోని హిందూ దేవతల విషయమై వీడియోసర్వే నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని కోర్టు ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సర్వే పనులను మే16 నాటికి పూర్తిచేసి, మే 19న నివేదికను కోర్టుకు సమర్పించింది. మతపరమైన సున్నితమ అంశమైనందున జిల్లా న్యాయమూర్తి గత నెలలో ఉత్తర్వులను ఈ నెల 12 వరకు రిజర్వ్ చేశారు.

సీబిఐ, ఈడీలకి వ్యతిరేకంగా

## అసెంబ్లీలో తీర్మానం చేయనున్న బెంగాల్ ప్రభుత్వం

కోల్‌కతా: సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), ఇతర కేంద్ర సంస్థలకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ప్రభుత్వం రాబోయే శాసనసభ సమావేశాల్లో తీర్మానం చేయనుంది. ఈ ఏజెన్సీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం వేధింపులకు గురిచేస్తోందని ఆరాష్ట్రమంత్రి శోభందేవటోపాధ్యాయ సోమవారం ఇక్కడవిలేకలకు చెప్పారు. ఇలాంటి తీర్మానం తీసుకొచ్చిన మొదటి రాష్ట్రంగా బెంగాల్ నిలుస్తుందన్నారు. ప్రతిపక్ష బీజేపీ కావాలం టే తీర్మానంపై శాసనసభలో జరిగేచర్చలో పాల్గొన వచ్చన్నారు. కాగా, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమె క్యాబినెట్ సహచరుల్లో చాలామంది సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్న కీలక కేసుల్లో అనుమానితు లుగా ఉన్నారు. మాజీ మంత్రి పార్థఛటర్జీ, టీఎంసీ నేత అనుబ్రతా మోండల్‌లను అరెస్టు చేసినప్పటి నుంచి కేంద్రంపై టీఎంసీ తీవ్రవిమర్శలు చేస్తోంది. కాగా, ఫెడరల్ ఏజెన్సీలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయడమంటే దేశచట్టాలను టీఎంసీ పట్టించుకోవడంలేదనడానికి నిదర్శనమని బీజేపీ పేర్కొంది.

## ఆటో డ్రైవర్ ఇంట్లో కేజ్రీవాల్ డిన్నర్

### ఆటోలో వెళుతుంటే అడ్డుకున్న పోలీసులు





అహ్మదాబాద్: ఆటో డ్రైవర్ ఆహ్వానాన్ని మన్నించిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అహ్మదాబాద్‌లోని అతని ఇంటికి డిన్నర్‌కు వాస్తానని చెప్పారు. ఆటోలోనే డిన్నర్‌కు వస్తాని చెప్పి ఆటోలో బయలుదేరిన కేజ్రీవాల్‌ను గుజరాత్ పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. ఆ సందర్భంగా పోలీసులకు, కేజ్రీవాల్‌కు మధ్య వాగ్వివాదం జరిగింది. పోలీసులు భద్రతా సమస్యను లేవనెత్తారు. గుజరాత్ పోలీసుల భద్రత తనకు అవసరంలేదని కేజ్రీవాల్ వారికి చెప్పారు. కొద్దిసేపటి తరువాత పోలీసులు ఆయనను ఆటోలోనే వెళ్లనిచ్చారు. గుజరాత్ శాసనసభ ఎన్నికల వ్యూహంలో భాగంగా సోమవారం అహ్మదాబాద్‌లో జరిగిన ఆటో రిక్షా డ్రైవర్ల సమ్మేళనంలో కేజ్రీవాల్ ప్రసంగించారు. సమ్మేళనంలో పాల్గొన్న విక్రమ్ లల్తానీ అనే డ్రైవర్ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను తన ఇంటికి విందుకు రావా లని కోరాడు. తాను మీ అభిమానినని, పంజాబ్‌లో ఓ ఆటో డ్రైవర్ ఇంట్లో మీరు భోజనం చేసిన వీడియోను చూశానని చెప్పారు. అలాగే ఈరోజు తన ఇంటికి డిన్నర్‌కు వస్తారా అని అడిగాడు. విక్రమ్ విందు ఆహ్వానాన్ని కేజ్రీవాల్ మన్నించారు. మీ ఇంటికి తప్పకుండా డిన్నర్‌కు వస్తానని, రాత్రి 8గంటలకు హోటల్ నుంచి నీ ఆటోలో నన్ను తీసుకువెళతావా అని అడగ్గా విక్రమ్ సంతోషంగా అంగీకరించాడు. కేజ్రీవాల్ చెప్పిన ప్రకారం ఆటోలో బయలుదేరే సమయంలో పోలీసులు అడ్డుకున్నారు. డ్రైవర్ విందుకు ఆహ్వానించిన వీడియో, పోలీసులు కేజ్రీవాల్‌ను అడ్డుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# రష్యా దళాలపై ఉక్రెయిన్ పైచేయి!

## ఆయుధాలు ఇవ్వాల్సిందిగా ఐరోపా దేశాలకు ఉక్రెయిన్ విజ్ఞప్తి



ఉక్రెయిన్: రష్యాచేతిలో తీవ్రమైన దెబ్బతినప్పటికీ వెన్నుచూపకుండా ఉక్రెయిన్ తమ పోరాట పటిమను కొనసాగిస్తూ పైచేయి సాధిస్తోంది. దాదాపు ఏడునెలల రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీవ్ నుండి రష్యాదళాలను వెనక్కి తీసుకున్నప్పటి నుండి ప్రాదేశిక మార్పులు రష్యా అతిపెద్ద తిరోగమనాలలో ఒకటిగా ఉంది. రష్యా తమనుంచి స్వాధీనం చేసుకున్న కొన్ని ప్రాంతాలపై ఉక్రెయిన్ మెరుపుదాడులతో విరుచుకుపడుతూ గత 24గంటల్లో పైచేయి సాధించాయని ఉక్రెయిన్ వర్గాలు తెలిపాయి. అయినప్పటికీ మాస్కో చర్చల శాంతిని అంగీకరించడానికి దగ్గరగా లేదని పేర్కొంది.

ఇటీవలి రోజులలో రష్యన్ దళాల తిరోగమనం స్థానికులను బాంబులతో వీధుల్లోకి వచ్చేలా చేసింది. ఆదివారం కూడా వ్యూహాత్మకంగా భారీగా దెబ్బతిన్న పట్టణమైన ఇజియమ్‌లో ఉపశమనం పొందింది. "నేను సంతోషంగా ఉన్నానని చెప్పడం సరిపోదు. నన్ను వ్యక్తీకరించడానికి నాకు తగినంత పదాలు లేవు" అని 64 ఏళ్ల యురి కురోచ్కా అన్నారు.

అయితే సోమవారం నాటికి మాస్కో ఖార్కివ్ ప్రాంతంలో తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలపై వైమానిక, రాకెట్ ఫిరంగి దాడులను ప్రకటించింది. కీవ్ విద్యుత్ కేంద్రాలపై రష్యా దాడులు విద్యుత్ వైఫల్యాలకు కారణమయ్యాయని చెప్పిన ఒక రోజు తర్వాత రష్యన్ దళాలు త్వరత్వరగా తమ స్థానాలను విడిచిపెట్టి పారిపోతున్నాయని ఉక్రెయిన్ ప్రకటించింది. ఉక్రెయిన్ కి చెందిన20కి పైగా అదనపు స్థావరాలను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పిన కొద్దిసేపట్లోనే ప్రతీకార కాల్పులు జరిగాయి.

దేశం తూర్పుభాగాన ఉన్న ఇజియంను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు కీవ్ ఇప్పటికే ప్రకటించింది, అయితే ఉక్రెయిన్ తన భూభాగంలో 3,000 చదరపు కిలోమీటర్లు(1,158 చదరపు మైళ్ళు) సెప్టెంబర్ ప్రారంభం నుండి కోల్పోయింది. "ఉక్రెయిన్ ఆటుపోట్లను తనకు అనుకూలంగా మార్చుకుంది, అయితే ప్రస్తుత ఎదురుదాడి యుద్ధాన్ని ముగించదు" అని యుఎస్ థింక్ ట్యాంక్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్టడీ ఆఫ్ వార్ ట్వీట్ చేసింది.

దక్షిణ ఖెర్సన్ ప్రాంతంలో 500చదరపు కిలోమీటర్లు (193 చదరపు మైళ్ళు) తమ బలగాలు తిరిగి స్వాధీనం చేసుకున్నాయని ఉక్రెయిన్ సోమవారం తెలిపింది. ఇది వారాంతంలో తూర్పున భారీ లాభాల ను కలిగి ఉంది. రక్షణ మంత్రి ఒలెక్సీ రెజ్నికోవ్ ఫ్రెంచ్ దినపత్రిక లే మోండేతో మాట్లాడుతూ పాశ్చాత్య ఆయుధాల సహాయంతో యుద్ధం కొత్త దశలోకి ప్రవేశించిందని తెలిపారు.

"శత్రు సరఫరా మార్గాలను కత్తిరించడానికి, ఇంధనం,ఆయుధ డిపోలను నాశనం చేయడానికి యుఎస్ నుంచి హైమర్ మొబైల్ ఫిరంగి వ్యవస్థలను ఉపయోగిస్తున్నాం"అని చెప్పాడు. మాస్కో భూభాగాన్ని కోల్పోయినట్లు అంగీకరించింది. దీనిని నిపుణులు దాని యుద్ధ ఆశయాలకు తీవ్రమైన దెబ్బగా భావిస్తున్నారు.

ఉక్రెయిన్‌లోని తూర్పు ప్రాంతాలు ఆదివారం సాయంత్రం విస్తృతంగా విద్యుత్ బ్లాక్అవుట్‌లతో దెబ్బతిన్నాయి, ఇది పౌర మౌలిక సదుపాయాలను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీయడమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ అన్నారు. రష్యా సైనికులను ఆయన రష్యన్ ఉగ్రవాదులుగా అభివర్ణించారు. ఇదిలావుండగా ఉక్రెయిన్ ఇప్పటికే రష్యా-నియంత్రిత జపోరిజ్జియా అణు కర్మాగారం నుండి మొత్తం శక్తిని కోల్పోయింది. ఫిబ్రవరి దాడి నుండి షెల్లింగ్ బెదిరింపులకు గురైంది. యూరప్‌లోని అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రం ప్లాంట్‌లోని చివరి రియాక్టర్‌ను భద్రతా చర్యగా మూసివేసినట్లు ఆ దేశ అణుశక్తి ఏజెన్సీ తెలిపింది.

తాజాగా ఉక్రెయిన్ పోరాట వేగం రష్యా యొక్క మిలిటరీ ఆఫ్-గార్డ్‌ను ఆకర్షించింది. మాస్కో చాలా నెలలుగా నియంత్రించబడిన భూభాగాన్ని తిరిగి కీవ్‌లోకి తీసుకువచ్చింది. ఉక్రెనియన్ మిలిటరీ పోస్ట్ చేసిన చిత్రాలు రష్యన్ దళాలు వదిలివేసిన భూభాగంలో చెల్లాచెదురుగా ఉన్న ఆయుధాల డబ్బాలు, సైనిక హార్డ్‌వేర్‌లను చూపించాయి. ఆదివారం సాయంత్రం జెలెన్స్కీ మాట్లాడుతూ "మన వందలాది నగరాలు, గ్రామాలను విముక్తి చేసిన సైనికులను... బాలక్లియా, ఇజియం, కుపియాన్స్క్" లను ప్రశంసించారు. ఉక్రెనియన్ దళాలు తిరిగి స్వాధీనం చేసుకున్న మొదటి పట్టణాలలో ఒకటైన బాలక్లియా చుట్టూ జర్నలిస్టులు భీకర యుద్ధాల సాక్ష్యాలను చూశారు. భవనాలు ధ్వంసమయ్యాయి, దెబ్బతిన్నాయి, వీధులు ఎక్కువగా నిర్జనమైపోయాయి. దేశ విదేశాంగ మంత్రి అధునాతన ఆయుధాల నిల్వల కోసం పాశ్చాత్య మిత్రదేశాలకు విజ్ఞప్తి చేయడానికి మొమెంటంను ఉపయోగించారు. ఆయుధాలు వసంతకాలం నుండి మా ఎజెండాలో ఉన్నాయి. మా పిలుపుకు సమాధానమిచ్చిన భాగస్వాములకు నేను కృతజ్ఞుడను...ఉక్రెయిన్ యొక్క యుద్ధభూమి విజయాలు మా భాగస్వామ్యమైనవి" అని డిమిట్రో కులేబా చెప్పారు.

# జెయింట్ వీల్ ప్రారంభించిన పుతిన్

## విరుచుకుపడిన రష్యన్ వ్యాఖ్యాతలు

మాస్కో: ఉక్రెయిన్‌లో రష్యా బలగాలకు భారీ ఎదురుదెబ్బ తగలిన నేపథ్యంలో వ్లాదిమిర్ పుతిన్ కొత్త ఫెర్రిస్ జెయింట్ వీల్‌ను ప్రారంభించడం ఆ దేశ పౌరులను విస్మయానికి గురిచేసింది. ఓటమిపై మాస్కోలో నిశ్శబ్ద వాతావరణ నెలకొనడం కొంత మంది యుద్ధ అనుకూల వ్యాఖ్యాతలు, రష్యన్ జాతీయవాదులలో విపరీతమైన కోపాన్ని రేకెత్తించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాస్కోలో జెయింట్ ఫెర్రిస్ వీల్‌ను ప్రారంభించిన సమయంలో ఉక్రెయిన్‌లో తన మిలిటరీకి అద్భుతమైన ఎదురు దెబ్బ తగిలింది. రష్యన్ వార్తా సంస్థ టాస్‌లోని వివరాల ప్రకారం పుతిన్, మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వేడుకకు హాజరయ్యారు. ఇక్కడ మాస్కో సన్ అనే రివాల్వింగ్ అబ్జర్వేషన్ వీల్ అనే సంస్థ 140 మీటర్ల ఎత్తుగల ఈ జెయింట్ వీల్ ను నిర్మించింది. ఇటువంటిది ఐరోపాలో మరొకటి లేదని పుతిన్ రష్యన్ వార్తా సంస్థ టాస్ ద్వారా ఉటంకించారు. "ప్రజలు తమ కుటుంబం, స్నేహితులతో ఉల్లాసంగా ఉండేందుకు అవకాశం కల్పించడం చాలా ముఖ్యం. ఫెర్రిస్ వీల్ ఐరోపాలో అత్యంత ఎత్తైనది, వాటిలో కొన్నింటిలో పారదర్శక అంతస్తులతో 30 క్యాబిన్‌లు ఉన్నాయని టాస్ పేర్కొంది. "ఎయిర్ కండిషనింగ్, లైటింగ్ , హీటింగ్ సిస్టమ్‌లు, ఎమర్జెన్సీ బటన్ , ఆడియో సిస్టమ్ జెయింట్ వీల్ అంతర్భాగాలుగా ఉన్నాయి.

# త్యాగాలు చేసిన రైతులను నట్టేట ముంచారు!

## మహాపాదయాత్రలో ప్రధానపార్టీల నేతల ఆగ్రహం





(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

రాష్ట్ర భవిష్యత్తుకోసం 33వేల ఎకరాలు ఇచ్చిన అన్నదాతలను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నట్టేటముంచిందని రాజధాని రైతుల మహాపాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన వివిధపార్టీల నేతలు మండిపడ్డారు. మూడురాజధానుల పేరుతో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నినాటకాలు ఆడినా అంతిమ విజయం రైతులదేనని అన్నారు. ధర్మం, న్యాయం రైతులపక్షాన ఉన్నాయని, అమరావతి ఉద్యమకారుల ఉక్కుసంకల్పం ముందు ఏ కుట్రలు, కుతంత్రాలు పనిచేయబోవని స్పష్టం చేశారు. మహా పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ప్రముఖులు ఏవరేమన్నారో వారి మాటల్లోనే...!

### మూడేళ్లుగా ఏంచేశారు?



ఉత్తరాంధ్రపై ప్రేమ నిజమైతే మూడేళ్లలో ఉత్తరాంధ్రకు చేసిందేమిటని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నిం చారు. ఉత్తరాంధ్రపై జగన్ బ్యాచ్ మూడేళ్లుగా దండయాత్ర చేస్తోంది... మూడేళ్లుగా ఏ2 ఉత్తరాంధ్రలో తిష్టవేసి దందాలు నడుపుతున్నాడని దుయ్యబట్టారు. గత మూడేళ్లలో జె-గ్యాంగ్ దోచుకున్న రెండులక్షల కోట్ల దోపిడీ బండారం బట్టబయలు కాకుండా కప్పిపెట్టేందుకే మూడు రాజధానుల నాటకమని అన్నారు.

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

### అమరావతి విషయంలో దొంగనాటకాలు



అమరావతి విషయంలో వైసీపీ దొంగ నాటకాలు ఆడుతోందని కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి దుయ్యబట్టారు. మూడేళ్లుగా ఏం చేశారని ఇప్పుడు వైసీపీ 3రాజధానులని అంటోందని ప్రశ్నించారు. కేంద్రం తలచుకుంటే వివాదాలు లేకుండా అమరావతి పూర్తి చేయగలదు, తక్షణమే జగన్‌రెడ్డి ప్రభుత్వ కపటనాటకాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

- కేంద్ర మాజీమంత్రి రేణుకా చౌదరి

### ధైర్యముంటే అమరావతిపై ఎన్నికలకు వెళ్లండి



రాజధాని పనులు ఆపేసి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నారు. భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం చేశారు. వైసీపీ నేతలుఎక్కడైనా గజం స్థలం ఇవ్వగలరా? అని మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రశ్నించారు. మూడు రాజధానులు అయ్యే పనికాదు. జగన్?కు ధైర్యం ఉంటే అసెంబ్లీ రద్దు చేసి అమరావతిపై ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. పాదయాత్ర టీడీపీ నడిపిస్తుందనడంలో అర్థం లేదు. మేం నడిపిస్తే మా పార్టీ మొత్తం ఇక్కడే ఉండేదని అన్నారు.

- మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

### ప్రజలమద్దతు అమరావతికే: సిపిఐ నారాయణ



రాజధాని విషయంలో ప్రభుత్వం మాట మార్చినా ప్రజలు మాత్రం ప్లేటు ఫిరాయించకుండా అమరావతికే కట్టుబడి ఉన్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పేర్కొన్నారు. అమరావతి రైతుల ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు.

### డబ్బులిస్తారు... పాదయాత్రచేయండి



రాజధాని రైతులంతా వైసీపీనేతలకు డబ్బులిస్తారు. అరసవల్లి నుంచి అమరావతి వరకు పాదయాత్ర చేయగలరా? అని తాడికొండ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ప్రశ్నించారు. అధికార పక్షం కుట్రలు, కుతంత్రాలు, బెదిరింపులు అమరావతి రైతుల ఉద్యమాన్ని నీరుగార్చ లేవని స్పష్టం చేశారు. తొలివిడత యాత్రలోనే ఈ విషయం స్పష్టమైందని తెలిపారు. ప్రభుత్వం పాదయాత్రను భగ్నంచేసేందుకు కుట్రచేస్తోందనితాజాగా మంత్రుల ప్రకటనలను బట్టి స్పష్టమవుతోందన్నారు.

- తెనాలి శ్రావణ్‌కుమార్

### అమరావతి రైతులు చేస్తున్నది చారిత్రాత్మక ఉద్యమం



అమరావతి రైతుల ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుంది మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వం రావు పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా భరిస్తూ రైతులు మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. రైతుల మహాపాదయాత్ర విజయవంతం కావాలి... మూర?పు ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలని పేర్కొన్నారు.

- మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

### హైకోర్టు తీర్పును అమలుచేయాల్సిందే!

అమరావతి రైతుల మహాపాదయాత్రకు లోక్ సత్తా పార్టీ సంపూర్ణ మద్దతుప్రకటించింది. రైతులు తమకు జరిగిన అన్యాయంపై పాదయాత్ర చేపట్టారు. తమకు జరిగిన అన్యాయంపై ప్రజలకు వివరించేందుకు రైతుల పాదయాత్ర చేస్తున్నారని లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జీ అన్నారు. హైకోర్టు తీర్పును ప్రభుత్వం అమలు చేయాల్సిందే. అణచివేతలు, నిర్బంధాలు, అరెస్టులు జరగకుండా రైతులకు రాష్ట్రప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

- లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జీ

### ఎబి వెంకటేశ్వరరావు తల్లి మద్దతు

అమరావతి రైతుల మహా పాదయాత్ర 2.0కు సీనియర్ ఐపీఎస్ ఏబీవీ మాతృమూర్తి జయప్రద సంఘీభావం తెలిపారు. అమరావతి రైతుల కష్టాలను చూసి చలించిపోయానని అన్నారు. రైతుల త్యాగం చాలా గొప్పది. రాజధాని కోసం రైతులు భూమిని తృణప్రాయంగా వదులుకున్నారు... అమరావతి పరిరక్షణ సమితికి రూ. లక్ష ఆర్థిక సాయం అందజేస్తున్నాం. అమరావతి రైతులకు అండగా ఉంటామని అన్నారు.

# ఒక్క ఇటుక వేయలేదు... మూడు రాజధానులట!

◆ మహాపాదయాత్ర ఉత్తరాంధ్రపై దాడి అంటే ప్రజలు నమ్మరు ◆ వైసీపీకి చేతనైన విద్య విద్వేషాలు రెచ్చగొట్టడమే

◆ ఉత్తరాంధ్రలో దందాలు చేస్తున్న జగన్ అనుయాయులు ◆ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి: వైసీపీకి చేతనైన ఒకే ఒక విద్య ప్రజల్లో కుల, మత, ప్రాంతీయ విధ్వేషాలు రెచ్చగొట్టడమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. బ్రిటీష్ వారి తరువాత విభజించి పాలించు అనే తత్వాన్ని బాగా వంటబట్టించుకున్న వ్యక్తి జగన్ అని సోమవారం ఆయన ట్వీట్ చేశారు. మూడేళ్ళ క్రితం అధికారంలోకి వచ్చిన కొత్తలో మూడు రాజధానులు అని ఊగారని, మళ్ళీ సౌండ్ లేదని ఎద్దేవా చేశారు. మూడు రాజధానులలో కూడా ఏ ఒక్క చోటా ఒక్క ఇటుక కూడా వేసింది లేదన్నారు. ఇప్పుడు అమరావతి ప్రాంత రైతులు ఉత్తరాంధ్ర వెళుతున్నారని, ఖచ్చితంగా ఉత్తరాంధ్ర ప్రజలలో ఒక చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మూడేళ్ళలో ఈ అసమర్ధులు మన ప్రాంతానికి చేసింది ఏముందన్న ప్రశ్న వారిలో తలెత్తుతుందన్నారు. అందుకే వైసీపీ నేతల్లో ఈ కలవరపాటు, ఆక్రోశం,అడ్డంకులు అని తెలిపారు. దండయాత్ర అంటూ ఏడుపులు మొదలుపెట్టారన్నారు. ఏం చేయాలో తెలియక తమకు చేతనైన ఓకే ఒక విద్య ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చ గొటట్టడం మొదలుపెట్టారని మండిపడ్డారు. వైసీపీ వారికి, జగన్‌రెడ్డికి నిజంగా దమ్ముంటే ఈ మూడు సంవత్సరాల మూడు నెలల్లో ఉత్తరాంధ్ర కోసం చేసిన అభివృద్ధిని చెప్పాలని సవాల్ విసిరారు. ఉన్నట్లుండి ఉత్తరాంధ్ర కోసం మొసలి కన్నీళ్ళు కార్చుతున్న ఉత్తరాంధ్ర మంత్రులు నిజంగా ప్రశ్నించాల్సి నది జగన్‌ను అని తెలిపారు.



### ఉత్తరాంధ్రలో దందాలు చేస్తున్న జగన్ అనుయాయులు

మూడేళ్ళుగా వందలాది జగన్ అనుయాయులు రాయలసీమ ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వచ్చి హెూటళ్ళు, లాడ్జిలు, గెస్ట్ హౌస్‌ల్లో తిష్ట వేసి భూ కబ్జాలు, భూ దందాలు, సెటిల్మెంట్‌లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్ర పై వారంతా మూడేళ్ళుగా ఎందుకు దండయాత్ర చేస్తున్నారు అని ప్రశ్నించారు. కొద్ది మంది రైతులు, నాలుగు రోజులు పాదయాత్ర చేసి దైవ దర్శనం చేసుకోవడాన్ని దండయాత్ర అంటున్న మంత్రులు నిజంగా తమకు ఆత్మాభిమానం, ఆత్మ సాక్షి ఉంటే తమని తాము ప్రశ్నించుకోవాలని సలహా ఇచ్చారు. మూడేళ్ళుగా ఇక్కడ ఏ2 విజయసాయిరెడ్డి వెలగ బెట్టిన కార్యం ఏమిటని అడిగారు. అతడికి, అతడి బంధువులకు, జగన్‌రెడ్డి ఇక్కడ తిష్ట వేయించిన ఇతర రాబందులు అందరికీ ఉత్తరాంధ్రలో ఏమి పని అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర వైసీపీలో ఉన్న మంత్రులు, నాయకులు అందరూ అసమర్థులా? ఒక్కరూ సమర్థుడు కూడా లేడని జగన్ అభిప్రాయమా? అందుకే ఇక్కడ విజయసాయి రెడ్డిని సామంత రాజుగా నియమనించాడా అని అడిరు. జగన్ రెడ్డి పంపిన గుంపు అంతా మూడేళ్ళూ ఇక్కడే ఉండి భూ దందాలు తప్ప ప్రజలకు, రాష్ట్రానికి పనికొచ్చే పని ఏమి చేశారని ప్రశ్నించారు. ఆఖరుకు విశాఖ మణిహారం రుషికొండను కూడా గుల్ల గుల్ల చేస్తూ ఉంటే ఒక్క వైసీపీ నాయకుడికి కూడా బాధ కలగలేదన్నారు. ఒక్కరైనా ఇది తప్పు అని తమ అసంతృప్తిని వెలిబుచ్చలేకపోతున్నారని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం చేస్తారని ఉద్యోగులు, విపక్షాలు నిరసనలు తెలుపుతూ ఉంటే.. విశాఖ ఉక్కుకు చెందిన 7500 ఎకరాలు తెగనమ్మితే సరిపోతుందని ఈ ముఖ్యమంత్రి అన్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో ప్రభుత్వ భూములు అమ్మడం, తనాఖాలు పెట్టడం తప్ప ఏమి ఒరగబెట్టిందిలేదన్నారు.

### మహాపాదయాత్రను ఉత్తరాంధ్రపై దాడి అంటే ప్రజలు నమ్మరు

రాష్ట్ర ప్రజలు కూడా ప్రతి విషయాన్ని నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి అమరావతి మహాయాత్రను ఉత్తరాంధ్రపై దండయాత్ర అంటే ప్రజలు ఎవరూ నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందాలని, దానికి తగినట్లుగానే 20 సంవత్సరాల ప్రణాళిక, ముందు చూపుతో చంద్రబాబు నాయుడు ప్రతి ప్రాంతం అభివృద్ధికి బాటలు వేశారని వివరించారు. ఉత్తరాంధ్ర ప్రజలైనా, రాష్ట్రంలో ఏ ప్రాంత ప్రజలయినా శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సామరస్యాన్ని కోరుకుంటారని పేర్కొన్నారు. పనీ పాటా లేని వెధవలు, రాజకీయ ప్రయోజనాల కోసం, తమ అసమర్థతను దాచడం కోసం, విషయాన్ని పక్కదారి మళ్లించడానికి దండయాత్ర వంటి పదాలతో ప్రజలను రెచ్చగొడుతూ ఉంటారని హెచ్చరించారు. వారికి చెంప పెట్టు అనే విధంగా, తమ గోడు దేవునితో మొరపెట్టుకోవడానికి పాదయాత్ర చేస్తున్న రైతులకు మన కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రజలు ఆతిథ్యం ఇచ్చి అండగా నిలిచి వారికి స్వాగతం పలుకుదామని పిలుపు ఇచ్చారు. ధర్మం, న్యాయం, సత్యం గెలవాలని, అవి న్యాయస్థానాలు చూసుకుంటాయని, సాటి మనుష్యులుగా రాష్ట్ర రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతులకు మాట సాయం చేయకపోయినా, వారికి హాని తలపెట్టకుండా ఉండటం మన ధర్మం అని పేర్కొన్నారు. రైతులను బెదిరిస్తున్న వైసీపీ రాజకీయ నాయకుల ఉచ్చులో పడకుండా వారి దుష్ట ప్రణాళికలను ధైర్యంగా తిప్పికొడదామన్నారు. రాష్ట్రానికి కావాల్సింది అభివృద్ధి వికేంద్రీకరణ అని, పరిపాలన వికేంద్రీకరణ చేసినంత మాత్రాన అభివృద్ధి జరగదన్న విషయం తెలిసి కూడా నటిస్తున్న పాలకులు ఇక నటన చాలించాలని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య ప్రాంతాల వారీగా, కులాల వారీగా చిచ్చు పెట్టడం మానుకోవాలని అచ్చెన్నాయుడు సలహా ఇచ్చారు.

# నాని వ్యాఖ్యలకు నిరసనగా నిరాహారదీక్ష చేస్తాం

### పోలీసులను అనుమతి కోరిన టిడిపి నేతలు

గుడివాడ: మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్సీ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పై మాజీ మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేశ్, తెలుగుదేశం పార్టీ అంగన్వాడీ, డ్వాక్రా సాధికార సమితి ఆధ్వర్యంలో గుడివాడలో ఈ నెల 18న నిరాహార దీక్షకు తెలుగుదేశం పార్టీ నేతలు సిద్ధమయ్యారు. ఈ మేరకు అనమతివ్వాలని గుడివాడ పోలీసులకు సోమవారం వినతిపత్రం అందించారు. మాజీ మంత్రి కొడాలి నాని చంద్రబాబు నాయుడు,



వారి కుటుంబ సభ్యులనుద్దేశించి తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం, వారి వ్యక్తిత్వాన్ని హరించేలా మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడాలి నాని తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య బద్దంగా చేపట్టే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలంటూ డిఎస్పీకి లేఖ అందించారు. డిఎస్పీని కలిసిన వారిలో దూండి రాకేశ్ తో పాటు తెలుగుదేశం పార్టీ అంగన్వాడీ, డ్వాక్రా సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత పాల్గొన్నారు.

# దళిత సర్పంచికి కుర్చీ లేకుండా చేసిన వైసిపినేతలు

## తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఆందోళన



జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామ సర్పంచిగా గత పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రజా మద్దతు గెలిచిన కంకిపాటి కుమారి ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళ. ఈమె గెలిచిన నాటనుంచి నేటి వరకు బేరంపేట గ్రామంలో ఉన్నటువంటి సచివాలయంలో కనీసం సర్పంచి చాంబర్ కేటాయించకపోవడం ఈ ప్రభుత్వం దళితులపై ఎంతటి వివక్ష చూపిస్తుందో అర్థమవుతోంది.పంచాయతీ సర్పంచ్ ఆ గ్రామ మొదటి పౌరురాలు కేవలం ఒక దళిత మహిళలు అయినందున ప్రతిపక్ష పార్టీకి చెందిన నేత కావడంతో ఆ గ్రామానికి చెందిన కొందరు అధికార పార్టీ నేతలు, అధికారులు కలిపి గ్రామ సర్పంచ్ కూర్చోవడానికి సీటు లేకుండా చేశారు. దళితులు, మహిళలకే ఏదో చేస్తున్నామని రాష్ట్రప్రజానీకాన్ని భ్రమల్లో ముంచెత్తుతున్న వైసిపి నేతల అసలు స్వరూపం సర్పంచ్ కుమారి విషయంలో బట్టబయలైంది.

### మద్దతుగా టీడిపి ధర్నా

దళిత మహిళా సర్పంచ్ కుమారికి కనీసం కుమారికి ఇవ్వకపోవడం దారుణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. సోమవారం జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆమెకు మద్దతుగా తెలుగుదేశంపార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శేషు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీకి చెందిన, అధికార పార్టీకి చెందినా వారు ప్రజా మద్దతుతో గెలిచిన వారిని గౌరవించడం మనబాధ్యత భారతరాజ్యాంగం ఉల్లంఘన చేస్తూ ప్రోటోకాల్ పాటించకుండా ఈ రకమైనటువంటి వివక్షను చూపుతున్నారని అన్నారు. వెంటనే దళిత సర్పంచికి సీటు కేటా యించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. మండలపార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్లతో నెగ్గిన ప్రజాప్రతినిధికి ఈరకమైన అవమానం తగదని అన్నారు. సచివాలయాన్ని మేమే ప్రారంభించి మా దళిత సర్పంచిని సర్పంచ్ ఛాంబర్లో కూర్చోబెడతామని అన్నారు. అనంతరం దళిత సర్పంచ్‌తో కలిసి ఆర్డీఓకి వినతి పత్రం సమర్పించారు.ఆర్డీఓ స్పందిస్తూ సాయంత్రం కల్లా సమస్య పరిష్కరించాలని పంచాయితీరాజ్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొబ్బర రాజుపాల్, రాష్ట్ర బీసీ సెల్‌కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు,మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎడ్లపల్లి ఏడుకొండలు,నంగులూరి జగత్,ముళ్ళపూడి శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి, గంటా రామారావు, భూసా సత్యనారాయణ, లింగాల సత్యనారాయణ, గంధం అప్పాజీ, నిట్ట రాంకుమార్, లక్ష్మణరావు, రవి, శ్రీను, నవీన్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర కమిటీ నియామకం

అమరావతి: రాష్ట్రంలో శాసనసభ నియోజకవర్గాల వారీగా తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ సెల్ కమిటీ (అదనం)లను సోమవారం నియమించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు శాసనసభ నియోజకవర్గాల వారీగా ఈ నియామకాలు చేశారు. టీడీపీ డాక్టర్స్ సెల్ కడప శాసనసభ నియోజకవర్గం ప్రధానకార్యదర్శిగా డాక్టర్ మధుసేపూరిని,చిలకలూరిపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ముప్పల హనుమంతరావును, అమలాపురం నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డాక్టర్ ఎ.సుబ్బారావుని, తిరువూరు నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డాక్టర్ మిక్కిలినేని వనజను, కదిరి నియోజకవర్గ కార్యదర్శిగా సీఎస్ ఇస్మాయిల్ అజాద్‌ను, ఆచంట నియోజకవర్గ కార్యదర్శిగా నెక్కంటి వీర వెంకట సత్యనారాయణను, గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శిగా డాక్టర్ షేక్ నయాబ్,అనంతపురం నియోజకవర్గ కార్యదర్శిగా డాక్టర్ పీఎన్ లక్ష్మీప్రసాద్‌ను, ఆలూరు నియోజకవర్గ కార్యదర్శిగా డాక్టర్ బోయ నెట్టెప్పను, పెనమలూరు నియోజకవర్గ కార్యదర్శిగా డాక్టర్ బోడే శశిధర్‌ను,గుంతకల్ నియోజకవర్గ కార్యదర్శిగా ఎస్.జావెద్‌లను నియమించారు.

# టీఎన్టీయూసీ అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

అమరావతి: తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్(టీఎన్టీయూసీ) శాసనసభ నియోజకవర్గ అధ్యక్షులు, కార్యదర్శులను సోమవారం నియమించారు. టీఎన్టీయూసీ దర్శి శాసనసభ నియోజకవర్గ అధ్యక్షులుగా కొక్కెర నాగరాజును, ఎర్రగొండపాలెం ప్రధాన కార్యదర్శిగా ఈదర మల్లయ్యను, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అధ్యక్షులుగా పుచ్చలపల్లి ప్రసా దరెడ్డిని, నెల్లూరు సిటీ నియోజవర్గ ప్రధాన కార్యదర్శిగా గుమ్మడిపూడి కల్యాణ్‌కుమార్‌ను నియమించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఈ నియామకాలు చేశారు.

# టీఎన్ఏడీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

అమరావతి: తెలుగునాడు అంగన్‌వాడీ-డ్వాక్రా సాధికార సంస్థ(టీఎన్ఏడీఎస్)ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను శాసనసభ నియోజకవర్గాల వారీగా సోమవారం నియామించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదే శాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఈ నియామకాలు చేశారు. టీఎన్ఏడీఏ బొబ్బిలి శాసనసభ నియోజకవర్గ అధ్యక్షురాలిగా బోనెల రూపా, చీపురుపల్లి నియోజకవర్గ ప్రధాన కార్య దర్శిగా మీసాల హైమావతి, గాజువాక నియోజకవర్గ అధ్యక్షురాలిగా కర్రె ధనలక్ష్మి, భీమిలి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మోటూరి కనకరత్నం, మాడుగుల నియోజకవర్గ అధ్యక్షురాలిగా గౌరీపట్నం విజయ శాంతి, చోడవరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా జంపా సులోచన, పిఠాపురం నియోజకవర్గ అధ్యక్షురాలిగా ములుకూరి సత్యవతి, జగ్గంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కతే చంటమ్మ, రాజోలు నియోజ కవర్గ అధ్యక్షురాలిగా మోకా పార్వతి, ముమ్మిడివరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మెండి కమలలను నియమించారు. ఇంకా ఆచంట నియోజకవర్గ అధ్యక్షురాలిగా కోడేటి కనకదుర్గను, ఉండి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా తంగెళ్ల అన్నపూర్ణను, నూజివీడు నియోజకవర్గ అధ్యక్షురాలిగా కొమ్మాని విజయను, ఏలూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా జంగాని సంతోషిని, విజయవాడ తూర్పు నియోజకవర్గ అధ్యక్షురాలిగా పైడిమాల సుభాషిణిని, జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా జి.రాజ్యలక్ష్మిని, తాడి కొండ నియోజకవర్గ అధ్యక్షురాలిగా ఎస్‌కె జానీబేగంను, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రధాన కార్య దర్శిగా లాం నవమిని, పర్చూరు నియోజకవర్గ అధ్యక్షురాలిగా తాళ్లూరి సరళను, చీరాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నందం రజనీ కుమారిని, అనంత పూర్ నియోజకవర్గ అధ్యక్షురాలిగా తంగి కవితను, గుంతకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎం.మంగమ్మను నియమించారు.

# కొడాలి నాని దిష్టిబొమ్మ దహనానికి యత్నం

● అడ్డుకున్న పోలీసులు... రోడ్డుపై బైఠాయించిన టీడీపీ నేతలు



కళ్యాణదుర్గం: కొడాలి నాని దిష్టి బొమ్మ దహనానికి టీడీపీ నేతల యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో టీడీపీ శ్రేణులపై రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని మాజీ శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి వ్యాఖ్యానించారు. కొడాలి నాని మీద కేసు కట్టాలని పోలీసు స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు కుటుంబాన్ని వ్యక్తిగతంగా మాటల దాడి చేసిన కొడాలి నానీపై వెంటనే చర్యలు తీసుకోవాలని, పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు

● స్పందనలో ఫిర్యాదు చేసిన చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట: ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌లో తేటి శివ శంకర్‌కు ప్రజా సమస్యలను ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ అర్హులైన వారికి పెన్షన్లు రావడం లేదన్నారు. కనీసం దివ్యాంగులకు పెన్షన్లుతో పాటు ఇళ్ళ స్థలాలు కూడా లేవన్నారు. ప్రభుత్వం చెప్తున్నట్లు జగనన్న కాలనీలో ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు ఎవరికి ఇచ్చారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. ప్రజా చైతన్యయాత్ర, బాదుడే బాదుడు కార్యక్రమంలో అనేక మంది తమకు ఇళ్ళ స్థలాలు కావాలని ఫిర్యాదు చేస్తున్నారని గుర్తు చేశారు. అదే విధంగా ప్రతి వార్డులో అర్హులై ఉండి పెన్షన్ రాని వారు వందల సంఖ్యలో ఉన్నారని తెలిపారు. మాజీ మంత్రి కొడాలి నాని, ఎం.పి గోరంట్ల మాధవ్‌ను రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను జిల్లా కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు స్పందన కార్యక్రమానికి వస్తున్నామని అరవిందబాబు వివరించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కడియం కోటి సుబ్బారావు, మాజీ మార్కెట్ చైర్మన్లు పులిమి వెంకట్ రామిరెడ్డి, మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, రొంపిచర్ల మండల అధ్యక్షుడు వెన్న బలకోటి రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గిద్దల వెంకటేశ్వర్లు, కోనేటి శ్రీనివాస్ రావు, సయ్యద్ బాషా, పొత్తూరి శ్రీనివాస్‌రావు, ఉప్పుటూరి అనిల్, తిరుమలశెట్టి రమేష్ తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు జోలికి వస్తే రాష్ట్రం నుంచి తరిమికొడతాం



నెల్లూరు: నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి అబ్దుల్ అజీజ్, ఆదేశాల మేరకు, నెల్లూరు రూరల్ పరిధిలోని వేదయపాలెం సెంటర్లో రూరల్ నియోజకవర్గం టిడిపి నేతలు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొడాలి నాని కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొడాలి నాని దిష్టిబొమ్మను దహనం చేయబోతే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో టిడిపి నేతలకు పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. అనంతరం పోలీసు వైఖరిని నిరసిస్తూ టిడిపి నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. చంద్రబాబు జోలికి వస్తే రాష్ట్రం నుంచి తరిమికొడతామని టీడీపీ నేతలు జెన్నీ రమణయ్య, సాబీర్‌ఖాన్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక వర్షాలకు దెబ్బతిన్న రైతుల్ని ఆదుకోవాలి

● రైతులతో కలిసి ఆందోళన వ్యక్తం చేసిన కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం: జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు కోల్పోయి నష్టాల పాలైన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కనేకల్ మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు మాజీమంత్రి,తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి సోమవారం ధర్నా చేపట్టారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజవర్గంలో అధిక వర్షాలు, వేదవతి ,హగరి నది ఉధృతికి సాగుచేసిన పంటలు ముంపుకు గురై నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో వైకాపా ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ మంత్రి కాల్వ విమర్శించారు. వేదావతి, హగరి నదులకు గతంలో ఎన్నడు లేని విధంగా ఉధృతంగా ప్రవహించడంతో రైతులు సాగుచేసిన వేలాది ఎకరాల పంటలు నీట మునిగి నష్టపోయారన్నారు.పంటలు కోల్పోయిన రైతులకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. కనేకల్, బొమ్మనహాల్ మండలాల్లో పర్యటించి దెబ్బతిన్న పంటలను చూసి ఆవేదన చెందానన్నారు. ఇప్పటివరకు నేతలు గాని అధికారులు గానీ అటువైపు చూడలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఏ మేరకు రైతుల పంటను నష్టపోయారో అంచనా వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజవర్గంలోని మండల తాహసిల్దార్ కార్యాలయం ఎదుట దశలవారీగా ధర్నా చేపడతామని హెచ్చరించారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడి తెలుగుదేశం పార్టీ పోరాడుతుందన్నారు.

# కాలవ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ప్రారంభం

రాష్ట్రంలో ఒక విధ్వంసకరమైన పరిపాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ పేదలకు కడుపు నిండా అన్నం పెడుతుంటే దాన్ని ఓర్వలేక సీఎం జగన్మోహన్ రెడ్డికి కడుపు మండి అన్న క్యాంటీన్‌లపై దాడులకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు విమర్శించారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని కనేకల్ మండల కేంద్రంలో అన్న క్యాంటీన్‌ను మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ప్రారంభించారు.

# ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా జరగాలి: జగదీశ్వరి



కురుపాం: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీ సభ్యత్వాలు వెంటనే పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు ఇన్‌ఛార్జ్ జగదీశ్వరి సూచించారు. సోమవారం కొమరాడ మండల కేంద్రంలో పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. పార్టీ సభ్యత్వాల నమోదు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు సెక్షన్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సత్వరమే చేపట్టాలన్నారు. ఓటర్ల వెరిఫికేషన్‌లకు పోలింగ్ ఏజెంట్‌లను నియమించి ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా చేపట్టాలన్నారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంగిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద పేదలకు అన్నా క్యాంటీన్ ద్వారా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొడాలి నాని ఊర పందితో సమానం

● గుట్కా నాని బూతు పురాణం వెనక జగన్మోహన్ రెడ్డి హస్తం



తిరుపతి: కొడాలి నాని జన్మ మనిషి జన్మ కాదని... ఊర పంది జన్మ...అన్నం తినడం మానే ఆ శుద్ధి తిని నారా చంద్రబాబునాయుడుని ఆయన కుటుంబ సభ్యుల్ని ఎలా పడితే అలా మాట్లాడుతున్నారని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో కొడాలినాని ఫోటోతో పందికి వేషం కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ కొడాలి నానికి ఒళ్ళు కొవ్వెక్కి కొట్టుకుంటున్నాడని, అతని నాలుకకు తొందరలోనే వాతలు పెడతామని.. వినాశకాలే విపరీత బుద్ధి.. అధికార గర్వంతో పశువు కంటే హీనంగా ప్రవర్తిస్తున్న నానికి కర్ర కాల్చి వాతలు పెడతామనన్నారు. కొడాలి బూతుపురం వెనుక జగన్మోహన్‌రెడ్డి ఉన్నాడని సీఎం జగన్‌ను చూసి నాని పిచ్చికుక్కలాగా వాగుతున్నాడని మండిపడ్డారు. మరోసారి చంద్రబాబు, లోకేష్‌లను విమర్శిస్తే కొడాలి నాని గుడ్డలు విప్పి రోడ్డుమీద పడి పడి తన్నే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంట్ తెలుగు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మోహన్ రాయల్, దేవేందర్ రెడ్డి, శ్రీరామ్, వెంకటేష్ రెడ్డి, సంతోష్, సతీష్, జెడి ప్రసాద్ , రాజా, శివ,శశి తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే టీడీపీ లక్ష్యం

● తిరుపతిలో పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



తిరుపతి: బడుగు బలహీనవర్గాల పేద ప్రజలకు అన్న నందమూరి తారకరామారావురెండురూపాయలకే కిలోబియ్యం ఇచ్చిపేదల ఆకలి తీర్చారని, అదేస్ఫూర్తితో ఐదురూపాయలకే అల్పాహారం మరియు భోజన సదుపాయాన్ని కలిగించి ఘనత నారా చంద్రబాబునాయుడుకే దక్కిందని గొల్ల నరసింహాయాదవ్ వ్యాఖ్యానించారు. తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ప్రజల ఆకలి తీరుస్తున్న తరుణంలో వైకాపా వారు చూసి జీర్ణించుకోలేక అన్నాక్యాంటీన్‌లను ధ్వంసంచేస్తూ అడ్డుకున్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై దాడులుచేసి తిరిగి మాపార్టీవారిపైనే కేసులుపెట్టి అరెస్టు చేస్తున్నారని అన్నారు. అధికారుల దౌర్జన్యాలను కూడా లెక్కచేయకుండా మేము మాపార్టీ ప్రజల ఆకలి తీర్చడానికి కృతనిశ్చయంతోవుందన్నారు. తిరుపతి పార్లమెంట్‌లో సోమవారం తిరుపతిలో అన్నా క్యాంటీన్‌ను టీడీపీ శ్రేణులు ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ పేదవారి పొట్టగొట్టి దాడులుచేసి విధ్వంసాలు సృష్టించి రాక్షసానందం పొందుతున్న వైకాపా ప్రభుత్వ విధానాలకు ప్రజలే బుద్ధిచెప్పి త్వరలోనే ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. 2024లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,తిరిగి అన్నా క్యాంటీన్లను పునరుద్ధరిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, అనుబంధ కమిటీ నాయకులు మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ వెరిఫికేషన్ పక్కగా జరగాలి: జయమంగళ



కైకలూరు: గ్రామాల్లో ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ పక్కగా జరగాలని, బూత్‌స్థాయి నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఓటర్ లిస్ట్ పట్ల అవగాహన పెంచుకోవాలని నియోజకవర్గ టీడీపీ నేత జయమంగళ వెంకటరమణ శ్రేణులకు సూచించారు. సోమవారం కైకలూరు నియోజకవర్గం మండవల్లి మండలం ఉనికిలి, మొఖాసకలవపూడి, పుట్లచెరువు గ్రామాలలో ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓటర్ లిస్ట్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నారగాని వీరవెంకట నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పళ్లెం ఏడుకొండలు, మొఖాసకలవపూడి సర్పంచ్ బొప్పన జగదీశ్వరరావు, చలసాని కోటేశ్వరరావు, కొడాలి వెంకటేశ్వరరావు, వేములపల్లి గాంధీ, ఉప్పులూరి రాజబాబు, జాజుల చింతారావు, బలగా జగన్నాధరావు, తిరుక్కువల్లూరి వీరబ్రహ్మం, జక్కుల థామస్, కోసూరి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నానిని గుడ్డలూడదీసి కొడతాం: పాశం సునీల్



గూడూరు: మరోసారి మా నాయకుడు చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులపై నోటికొచ్చినట్లు మాట్లాడితే కొడాలి నానీని గుడ్డలూడదీసి కొడతామని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మండిపడ్డారు. సోమవారం గూడూరులో నిర్వహించిన అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు భోజనం వడ్డించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... జగన్మోహన్‌రెడ్డి బూతు రత్నమైన కొడాలి నానీని పెంచి పోషిస్తున్నారని, కొడాలి నాని వెనుక ముఖ్యమంత్రి ఉన్నాడని కాబట్టే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడుని, ఇలాంటి పిచ్చి వాగుడు కట్టిపెట్టకపోతే రాబోయో రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని సునీల్‌కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి



తుని: నియోజకవర్గంలోని పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని, సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని శ్రేణులకు యనమల కృష్ణుడు సూచించారు. తొండంగి మండలం, ఒంటిమామిడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వం తీసుకునే విధంగా పని కృషి చేయాలని, పార్టీలోకి పెద్ద ఎత్తున కార్యకర్తలు జాయిన్ అయ్యే విధంగా అందరిని కలుపుకొని పనిచేయాలని సూచించారు. అధికార పార్టీ చేస్తున్న విమర్శలు, అరాచకాలు తిప్పి కొట్టాలని, ప్రభుత్వ అరాచకాలపై ప్రజల్లో పెద్దఎత్తున చర్చ జరిగేలా నేతలు, శ్రేణులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రెసిడెంట్ కోడా వెంకటరమణ, రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి పేకేటి హరికృష్ణ,మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మురాలశెట్టి సత్యనారాయణ, మండల మాజీ వైస్ ఎంపీపీ కలిబోయిన చంద్రరావు,కాకినాడ జిల్లా టీడీపీ బీసీ సెల్ కార్యదర్శి చొక్కా అప్పారావు,మాజీ ప్రెసిడెంట్ నేమాల కృష్ణ,మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పిల్లి బాబ్జి,ములయ్యపేట సర్పంచ్ తాటిపర్తి శ్రీనువాసు, బారి ఎత్తిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు...

# విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన జగన్

● గద్దె రామ్మోహన్‌రావు



విజయవాడ: సమాజంలో ఏ పేద కుటుంబమైన ఆర్థికంగా, సామాజికంగా నిలబడాలంటే విద్యతోనే సాధ్యమని, అటువంటి విద్యా వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఈ నెల 16వ తేదీన విజయవాడ గవర్నర్ పేట ధర్నా చౌక్ వద్ద ఎన్టీఆర్ జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే విద్యాగ్రహ దీక్ష పోస్టర్‌ను అశోకనగర్లోని తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు ఆవిష్కరించారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటినుంచి అన్ని వ్యవస్థలను కూడా చిన్నాభిన్నం చేసినట్లే, విద్యా వ్యవస్థను కూడా చిన్నాభిన్నం చేసి పాఠశాలలు మూతవేశారన్నారు. తాతల కాలం నుంచి వచ్చిన సంపద తగ్గిపోవచ్చుకాని, విద్య ద్వారా వచ్చిన గుర్తింపు, సంపద ఎప్పటికీ తగ్గదని అటువంటి విద్యను జగన్మోహన్‌రెడ్డి పేదలకు దూరం చేస్తున్నారన్నారు. ఎయిడెడ్ విద్యావ్యవస్థను పునరుద్ధరించాలని, పాఠశాలల విలీన ప్రక్రియకు సంబంధించిన జీవోలు వెనక్కి తీసుకోవాలని గద్దె రామ్మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చదువులు పూర్తిచేసుకుని ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న కొందరికైనా ఉపసమనం కలిగేలా మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 2.5 లక్షల ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు రేపాకుల సాయిశ్రీనివాస్, బావిరాజు దుర్గా ప్రసాద్, చరణ్ యాదవ్, శంకర మనోజ్ కుమార్, ఇమామ్, నవీన్ చౌదరి, గరిమెళ్ళ సాయి తేజ, దేవా తదితరులు ఉన్నారు.

# కొండ్రు మురళీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



రాజాం: పేదలకు అన్నం పెడుతుంటే వైసీపీ మూకలు తట్టుకోలేక అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేస్తున్నారని మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ వ్యాఖ్యానించారు. సంతకవిటి మండల హెడ్ క్వార్టర్‌లో అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం అందజేశారు.

# కొడాలి నానిని తక్షణమే అరెస్టు చేయాలి: రెడ్యం



ఖాజీపేట: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులపై ఉచ్చ, నీచాలు మరిచి నీచ, నికృష్ట భాషతో అవమానకరమైన రీతిలో వ్యాఖ్యలు చేసిన మానవ మృగం కొడాలి నానిని తక్షణమే అరెస్టు చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. నారా చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులను అవమాన పరిచేలా మాట్లాడి, తెలుగు జాతి, సభ్యసమాజం తలదించుకునేలా చేసిన గుడివాడ, గన్నవరం శాసనసభ్యులు కొడాలి నాని, వల్లభనేని వంశీలు మానవజాతిలో జన్మించిన రాక్షసులని, వీరికి సద్బుద్ధి ప్రసాదించాలని మండల కేంద్రమైన ఖాజీపేటలోని మహాత్మ గాంధీజీ విగ్రహానికి సోమవారం ఉదయం వినతి పత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. నాని, వంశీలను తక్షణమే అరెస్ట్ చేసి, వారిని కఠినంగా శిక్షించాలని ఎస్సై కుల్లాయప్పకు టీడీపీ శ్రేణులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఖాజీపేట పోలీస్ స్టేషన్ నుండి గాంధీ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఇప్పటికైనా నాని, వంశీలు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ వారి కుటుంబ సభ్యులకు బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే తెలుగు జాతికి దూరం అవ్వడమే కాక చరిత్ర హీనులుగా మిగిలిపోతారని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లె శివరాం యాదవ్, తెలుగు యువత మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షుడు పాలిమేర మహేంద్ర, ఐ.టి.డి.పి మైదుకూరు మండలం ఛాంపియన్ ఇరక తోట రాజామోహన్, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మెన్ ఇట్టెం శ్రీ రాములు యాదవ్, ఖాజీపేట మండల పరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు బొగ్గుల చంద్ర ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుముల ఆధ్వర్యంలో బెస్తవారిపేటలో అన్నదానం



గిద్దలూరు: రాష్ట్రంలో పేదలకు ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో తెలుగుదేశం ఆధ్వర్యంలో ప్రారంభించిన అన్న క్యాంటీన్‌ల పై వైకాపా మూకల దాడులను నిరసిస్తూ ప్రకాశం జిల్లా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు బెస్తవారిపేట పట్టణంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో బెస్తవారిపేటలో అన్నదానం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహ యాదవ్ మాజీ మండల అధ్యక్షులు గొల్లలచెరువు రామలింగారెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జ్ లు ముప్పూరి రాము తాళ్ల శ్రీనివాసరెడ్డి పట్టణ టీడీపీ అధ్యక్షులు దూదేకుల సైదులు పీవీపురం సర్పంచ్ ఉండేలా వెంకట నారాయణ రెడ్డి పోలిశెట్టి మన్యాలు చింతనబోయిన సుబ్రహ్మణ్యం షేక్ బాషా నల్లకాల్వ శేషయ్య రఫీదు అవ్వారి రామకృష్ణ భైరగాని శంకర్ బర్రెంకల పెద్ద పాండు చిన్న పాండు షేక్ సుల్తాన్ సందు రమేష్ బోయిల్ల రోషన్ బాబు బోయిల్ల పరమేశ్వర రెడ్డి కంది కొండారెడ్డి కోరముట్ల శ్రీను దూదేకుల పొట్టిమాబు దూదేకుల ఖాసీంవలి గొట్టం ప్రసాద్ పూజల శ్రీనివాసులు నర్రా వెంకటేశ్వర రెడ్డి కోనపల్లె ఓబయ్య డేవిడ్ అంకయ్య మట్టేమల్ల అనిల్ చల్లా వెంకట్రావ్ పూసలపాటి రమేష్ గురువారెడ్డి పుల్లారెడ్డి మరియు కంభం మండల అధ్యక్షులు తోట పార్లమెంట్ నాయకులు కేతం శ్రీను రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు గోనా చిన్నకేశవులు రైతు అధ్యక్షులు తోట శ్రీను ఎస్సి నాయకులు సిరివెళ్ల రవికుమార్ శ్రీనురావిపాడు మాజీ సర్పంచ్ మద్దూకూరి కోటయ్య తదితరులు పాల్గొన్నారు

# సీఎం ఇంటి సమీపంలో కొడాలి దిష్టిబొమ్మ దగ్ధం



తాడేపల్లి: గుడివాడ ఎమ్మెల్యే కొడాలినాని ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు కుటుంబంపై అసభ్య పదజాలంతో దూషించడం, ప్రసార మాధ్యమాలలో తనకు ఇష్టం వచ్చినట్లు దర్పషలాడటంపై ఆగ్రహం వ్యక్తం చేసిన తాడేపల్లి పట్టణ, తాడేపల్లి రూరల్ మండల టీడీపీ శ్రేణులు తాడేపల్లి పట్టణం, ఉండవల్లి సెంటర్‌లో కొడాలి నాని దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఇప్పటి వరకు కొడాలినానిపై ఎలాంటి కేసు నమోదు చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీనాయకులు చేస్తున్న తప్పిదాలను ప్రశ్నించే వారిని వెంటనే అరెస్టు చేసే పోలీసులు ఈ విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ నాయకుల మాటలు మహిళాలోకం తలదించుకునేలా ఉన్నాయని, కొడాలి నానిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడున్నరేళ్లలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యం

● గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

నంద్యాల: జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితులు లేవని, నిత్యం ప్రజలపై పన్ను భారాలు, బాదుడుతోనే ప్రజల్ని పీక్కుతింటున్నారని గౌరు వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తపల్లి మండలం ముసలమడుగు గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మూడున్నరేళ్ల జగన్‌పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతుందన్నారు. అప్పు పుట్టనిదే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు నడవలేని పరిస్థితిలో రాష్ట్రం ఉందన్నారు. జగన్ తన చేతగానితనంతో ప్రజలపై భారాలు మోపుతున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే అది ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన... వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి కాకారవడా చిన్నవెంకట స్వామీ, నియోజకవర్గ పోల్ కో ఆర్డినేటర్ మహేష్ నాయుడు,



మండల అధ్యక్షుడు జడ్డు వెంకటరెడ్డి, జూపాడుబంగ్లా మండల అధ్యక్షుడు వెంకటేశ్వర యాదవ్, గ్రామ నాయకులు రామకృష్ణ రెడ్డి, రహింఖాన్, కొత్త పల్లి గ్రామ సర్పంచ్ మోహన్, లింగస్వామి గౌడ్, పాముల పాడు మండల తెలుగు యువత అధ్యక్షుడు మధు కృష్ణ, సుధాకర్, ఖాద్రీ, శేకర్ నారపు రెడ్డి, నాగేశ్వరవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి జనార్థన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు



బనగానపల్లె: బనగానపల్లె నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు సోమవారం మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి జనార్ధన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్ పాలనపై ప్రజలకు విశ్వాసం పోయిందని, కాబట్టే ఆపార్టీకి చెందిన పలువురు టీడీపీలో చేరుతున్నారని జనార్ధన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమని భావించిన పలువురు పార్టీలో జాయిన్ అవుతున్నారని అన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అవుకు మండలం, కోయిలకుంట్ల మండలం నుంచి కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి అనుచరవర్గం సైతం పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుకు మండలం సీనియర్ నాయకుడు రామకృష్ణారెడ్డి, మండల ఇన్‌ఛార్జ్ ఉగ్రసేనారెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నాని లాంటి వ్యక్తులకు సభ్య సమాజంలో చోటులేదు

● అనంతపురంలో తెలుగుయువత ఆధ్వర్యంలో కొడాలి నాని దిష్టిబొమ్మ దగ్ధం



అనంతపురం: కొడాలి నాని లాంటి వ్యక్తులకు సభ్య సమాజంలో చోటు లేదని, వెంటనే అతన్ని సమాజం నుంచి వెంటనే వెలేయాలని అనంతపురంలో తెలుగుయువత నేతలు డిమాండ్ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్‌లపై చేసిన అసభ్య వ్యాఖ్యలను ఖండిస్తూ సప్తగిరి సర్కిల్ వద్ద కొడాలి నాని దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అంతకుముందు నాని దిష్టి బొమ్మకు చెప్పుల దండ వేసి నగరంలో ఊరిగేంచారు. కొడాలి నాని వాడిన భాష అత్యంత జుగుప్సాకరమైందిగా ఉందని, ఒక ప్రజా ప్రతినిధి అనే విషయం మర్చిపోయి బజారు రౌడీ కంటే హీనంగా నాని వ్యవహరించడం బాధాకరమన్నారు. కొడాలి నాని తక్షణమే తన వ్యాఖ్యలు ఉపహాసంహరించుకోవాలని లేదంటే తమ నాయకులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రచార కార్యదర్శి బంగి నాగ జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్ గౌడ్, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధులు శిరిశాల రాంబాబు, చీరాల, నరేష్, నగర తెలుగు యువత అధ్యక్షులు బొమ్మినేని శివ, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి చిన్నమయా, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు శ్రీకాంత్, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలి

కడప: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం సభ్యులపై వ్యక్తిగతంగా దూషించిన కొడాలి నానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు కడప జిల్లా టీఎన్‌టీయూసీ పార్లమెంట్ అధ్యక్షులు కుతుబుద్దీన్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 24 వార్డు మాజీ కౌన్సిలర్ ఖలీల్ భాష తిదతరులు పాల్గొన్నారు.

# హద్దుమీరి ప్రవర్తిస్తే మేము కూడా పద్ధతి తప్పవలసి ఉంటుంది

● బొరగం శ్రీనివాసులు



పోలవరం: టీడీపీ సైన్యం రోడ్లపైకి వస్తే, ఆ తుఫాన్ గాలికి కొడాలి నాని కొట్టుకుపోవడం ఖాయమని, హద్దుమీరి ప్రవర్తిస్తే... మేము పద్ధతి తప్పవల్సి ఉంటుందని నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు మండిపడ్డారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చంద్రబాబు, లోకేష్‌లపై కొడాలి నాని వ్యాఖ్యలను ఆయన ఖండించారు. టీ కప్పులు కడిగే స్థాయి నుంచి ఈ స్థాయికి కొడాలి నాని రాగలిగాడు అంటే అది చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ పెట్టిన బిక్షే అనే విషయాన్ని నాని గుర్తుపెట్టుకుంటే మంచిదన్నారు. కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని కొడాలి నాని నోటికొచ్చినట్టు తిదుతుంటే ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలస్‌లో ఉండి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని విమర్శించారు. బుద్ధి జ్ఞానం లేని మనిషి ఎలా ఉంటాడంటే అది కొడాలి నానినే అని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని నోరు అదుపులో పెట్టుకోపోతే పద్ధతిగా ఉండదని హెచ్చరించారు.

# మాచవరంలో కొడాలినాని దిష్టి బొమ్మ దగ్ధం



మాచవరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, చంద్రబాబుపై ఆయన సతీమణి భువనేశ్వరి, తనయుడు నారా లోకేష్‌పై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మాచవరం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాని దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మండపాలెం సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి మాచవరం పోలీస్ స్టేషన్‌లో కొడాలి నానిపై ఫిర్యదు చేశారు. ఈ కార్యక్రమంలో మాచవరం మండల కన్వీనర్ మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలి

● చాట్రాయిలో టీడీపీ శ్రేణుల నిరసన



ఏలూరు: అసభ్య పదజాలంతో టీడీపీ అధినేత చంద్రబాబు కుటుంబ సభ్యులపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేసిన కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని చాట్రాయిలో టీడీపీ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకు ముందు చాట్రాయిలో టీడీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదని, నోరు అదుపులో పెట్టుకుంటే అందరికి మంచిదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మరిడి చిట్టిబాబు, ఏలూరు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి, ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, బోంతు రాంచంద్రరావు, మాజీ ఎంపిపి కందుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో లబ్ధిదారులను జాబితా నుంచి తొలగించడం దారుణం

● స్పందనలో ఫిర్యాదు చేసిన రావి వెంకటేశ్వరరావు



గుడివాడ: టిడ్కో లబ్ధిదారుల సంఖ్య తగ్గించడం దారుణమని గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు మండిపడ్డారు. గుడివాడలో టిడ్కో ఫ్లాట్ల లబ్ధిదారుల్లో 2000 మందిని అక్రమంగా తొలగించారంటూ మచిలీపట్నం కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో రావి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో నాడు టీడీపీ ప్రభుత్వం అన్ని హంగులతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, కానీ జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని లబ్ధిదారులకు అందించకుండా నిరుపయోగంగా మార్చేశారని అన్నారు. అన్ని అర్హతలు ఉన్న 2000 మంది లబ్ధిదారులను, తొలగించడం అక్రమమని, దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీరు రక్తపాతం చేసినా మేం అన్నదానం చేస్తాం

● పులివర్తినాని ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



చంద్రగిరి: మీరు రక్తపాతం చేసినా మేం మాత్రం పేదలకు అన్నదానం చేస్తామని టీడీపీ నేత పులివర్తి నాని వ్యాఖ్యానించారు. పేదలకు అన్నం పెడుతుంటే జగన్‌రెడ్డికి కడుపు మండుతున్నట్లు ఉందని, కాబట్టే వైసీపీ మూకలతో అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేయిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్‌లపై జరుగుతున్న దాడులకు నిరసనగా చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లో పేదలకు భోజనం వడ్డించారు. పేదలకు పట్టెడు అన్నం పెట్టడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్వారంపూడి ఫెయిల్యూర్ ఎమ్మెల్యే

● మండిపడ్డ వనమాడి కొండబాబు



కాకినాడ: ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఒక ఫేక్, ఫెయిల్యూర్ ఎమ్మెల్యే చరిత్రలో నిలిచిపోతాడని కాకినాడ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రం మొత్తంగా ఫెయిల్యూర్, ఫేక్ ఎమ్మెల్యే ఎవరన్నా వున్నారంటే అదే కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడేనని కొండబాబు మండిపడ్డారు. సోమవారం కాకినాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో కొండబాబు మాట్లాడుతూ... వైసీపీ పార్టీలో సమర్ధవంతులైన నాయకులు లేక తెలుగుదేశం పార్టీలో నెగ్గిన కార్పొరేటర్లను వైసీపీలో చేర్చుకుని వారికి పదవులు కల్పిస్తున్నారని అన్నారు. కాకినాడ కార్పొరేషన్‌ను పూర్తిగా అవినీతిమయం చేస్తున్నారని, జ్యోతుల మార్కెట్‌లో షాపుల నిర్మాణం పేరుతో ఎమ్మెల్యే, మేయర్లు కలిసి దోచుకుంటున్నారని అన్నారు. మున్సిపల్ నిధులతో నిర్మాణం చేపట్టిన షాపులకు కార్పొరేషన్ ఆదాయం రాకుండా గుడ్‌విల్ పేరుతో మూడున్నర కోట్లు వసూలు చేసి దోచుకుంటున్నారని అన్నారు. గత మూడు సంవత్సరాల కాలంగా కార్పొరేషన్ అవినీతిలో మునిగిపోయిందని దీనికి రాబోయే కాలంలో అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కాకినాడలో పేదల కోసం నాడు చంద్రబాబు హయాంలో నిర్మించిన గృహాలను నేటి లబ్ధిదారులకు మంజూరు చేయకుండా, ఎందుకు పనికిరాని చోట ఇళ్ల స్థలాలు కేటాయించారని మండిపడ్డారు. ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి చేస్తున్న అవినీతిపై అధికారులు దృష్టి సారించాలని కొండబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, పలివెల రవి అనంత్ కుమార్, బంగారు సత్యనారాయణ, తుమ్మల సునీత, గుజ్జు లక్ష్మణ రావు, ఎండీ అన్సర్ చింతలపూడి రవి, అన్సర్, గెద్దం పూర్ణచంద్రశేఖర్, అమల కంటి బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

## హద్దుమీరితే కొడాలినానిని రోడ్డుపై తిరగనివ్వం!

● అనకాపల్లిలో కొడాలిపై టీడీపీ నేతల ఫిర్యాదు



అనకాపల్లి: హద్దుమీరితే కొడాలినానిని రోడ్డుపై తిరగనివ్వమని, టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కుటుంబాన్ని విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదని టీడీపీ నేతలు మండిపడ్డారు. మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు శ్రేణులు అనకాపల్లి స్టేషన్‌లో కొడాలి నానిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడాలి నాని ఎమ్మెల్యే పదవికి అనర్హుడని, వెంటనే నానిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒక పార్టీ అధినేత ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసినా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పందించకపోవడం దారుణమని, భూతులు మాట్లాడే వారిని జగన్ ప్రోత్సాహిస్తున్నాడని అన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించడానికే నాని లాంటి వాళ్లను మీడియా ముందుకు పంపిస్తున్నారని అన్నారు. ఎవరెన్ని చేసినా వైసీపీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఉందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళాలోకం తలదించుకునేలా కొడాలి నాని వ్యాఖ్యలు




● కర్నూలులో పోలీసులకు టీడీపీ నేతల ఫిర్యాదు

కర్నూలు: కొడాలి నాని వ్యాఖ్యలు మహిళాలోకం తలదించుకునేలా ఉన్నాయని, ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని కర్నూల్ డీఎస్పీకి ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు తిలక్ గట్టు ఫిర్యాదు చేశారు. నారా, నందమూరి కుటుంబాల మహిళలపై అసభ్య పదజాలంతో దూషించడం, ప్రసార మాధ్యమాలలో తనకు ఇష్టం వచ్చినట్లు దర్పషలాడటం కొడాలి నానికి తగదని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు. వైసీపీ ఆగడాలపై ప్రశ్నించిన వారిపై చర్యలు తీసుకునే పోలీసులు కొడాలి నాని లాంటి ఒక రౌడీ ప్రతిపక్ష నేతపై నోరు పారేసుకుంటే పోలీసులు ఎందుకు స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపోగు బజరన్న, మహిళా నాయకురాలు చంద్రకళా బాయి, జేమ్స్, హనుమంతరావు చౌదరి, ఐటీడీపీ సిటీ ప్రెసిడెంట్ అఖిల్, ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సహేల్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటాం : ప్రత్తిపాటి పుల్లారావు

● చెన్నుపాటి గాంధీకి పరామర్శ



విజయవాడ: ఇటీవల వైసిపి రౌడీ మూకల దాడిలో తీవ్రంగా గాయపడిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంటికి జరిగిన చికిత్స గురించి ఆరా తీశారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. మీపై దాడి చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని, ఈ సంఘటనలో ఉన్నవారు ఎంతటి వారైనా న్యాయస్థానం ముందు దోషులుగా నిలబెడతామని ప్రత్తిపాటి హెచ్చరించారు.

# ప్రభుత్వ స్థలాల్ని సొంత అవసరాలకు ఉపయోగించడం దారుణం



పొన్నూరు: ప్రభుత్వ పాఠశాలను వైసీపీ సర్పంచ్ భర్త నివాస గృహంగా మార్చుకోవడం చాలా దారుణమని గౌరుచరితా రెడ్డి మండిపడ్డారు. పాఠశాలను బెడ్‌రూం, కిచెన్, హాల్‌గా మార్చుకుని విద్యార్థులను బయటకు పంపించడం దుర్మార్గమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఆమె స్థానికులను అడిగి వివరాలు సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చెంచునగర్‌కు గతంలో స్మశాన వాటిక కోసం ప్రభుత్వం భూమి కేటాయిస్తే దాన్ని కబ్జా చేసుకుని తోటగా వాడుకుంటున్నారని దీనిపై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి గాని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అండదండలతో వైసీపీ నాయకులు కబ్జాలకు పాల్పడటం భావ్యం కాదన్నారు.

# జగన్‌రెడ్డి అండతోనే కొడాలి నాని రెచ్చిపోయి మాట్లాడుతున్నాడు




విజయవాడ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులపై ఇష్టానుశారంగా వ్యాఖ్యలు చేసిన కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. కొడాలి నాని వ్యాఖ్యలను ఖండించిన వారు స్థానికంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నిరసన వెళ్లి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొడాలి నాని లాంటి భూతులు మాట్లాడే వారిని జగన్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారని, రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని ప్రశ్నించిన వారిపై దాడులు, కేసులు పెడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదు

● కడపలో ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు



కడప: మాజీ మంత్రి కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని కడప టూ టౌన్ టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రబాబు కుటుంబాన్ని వ్యక్తిగతంగా విమర్శించిన స్థాయి కొడాలినానికి లేదని, ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆలీబేగ్, కడప జిల్లా అధికార ప్రతినిధి అవుల దస్తగిరి, 7వవార్డు మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, 19వ వార్డు ఇన్‌చార్జ్ ఫిట్టర్ రఫీ, 14వ వార్డు మస్తాన్ గోలే తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి వస్తే సీతంపేటలో శాశ్వతంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం

● నిమ్మక జయక్రిష్ణ



సీతంపేట: టీడీపీ అధికారంలోకి వస్తే సీతంపేటలో శాశ్వతంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నిమ్మక జయక్రిష్ణ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పలుచోట్ల అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం సీతంపేట మండలంలో టీడీపీ శ్రేణులు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిమ్మక జయక్రిష్ణ పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పలనాయుడు, బిడ్డిక దమయంతి నాయుడు, బిడ్డిక. చంద్రరావు, సవరతోట ముఖలింగం, నిమ్మక నాగేశ్వరరావు, భూపతి ఆనంద్‌రావు, మన్మథ, జయకృష్ణ, బిడ్డిక సుబ్బారావు, స్వామినాయుడు, సవర సోడంగి, పాలక రాజబాబు, ప్రకాశం, ఆనంద్, సోను, అప్పారావు, మంగయ్య, గంగయ్య, సర్వేశ్వరరావు, చంద్రశేఖర్, సూర్యారావు, కృష్ణ, సువర్ణ, ఉమామహేశ్వరరావు, మురమోహన్, రామారావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

● పేదలకు అన్నం పెట్టి తీరుతాం: బచ్చుల అర్జునుడు



గన్నవరం: గన్నవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామం, కోటకట్ల సెంటర్ వద్ద రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్ల ధ్వంసం అడ్డంకులు అవరోధాలను నిరసిస్తూ అన్న ఎన్టీఆర్ పేరిట ఒకరోజు అన్నదాన కార్యక్రమం బచ్చుల అర్జునుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అన్నా క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు కడుపు నింపే కార్యక్రమాన్ని చేపడుతుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక వాటిని ధ్వంసం చేసే కార్యక్రమాన్ని చేపట్టారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి రావడం ఖాయమని, వైసీపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మొదలు కూల్చివేతలే లక్ష్యంగా పాలనసాగిస్తుందని, పేదలకు కడుపు నింపే అన్నా క్యాంటీన్‌లు సైతం వదలకుండా కూల్చే కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అమరావతి పరిరక్షణ ఉద్యామానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కొడాలినానిని సమాజం నుంచి వెలేయాలి

● పిడుగురాళ్లలో టీడీపీ నేతల ధర్నా... దిష్టిబొమ్మ దహనం



పిడుగురాళ్ల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంపై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం పిడుగురాళ్ల మండల టీడీపీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొడాలి నాని దిష్టి బొమ్మను దగ్ధం చేసే క్రమంలో స్థానిక టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అనంతరం పట్టణంలోని టీడీపీ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మరియు మండల కన్వీనర్లు మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ,వార్డు స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు, టౌన్ మరియు మండలంలోని అన్ని వార్డులకు, గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కొడాలినానిపై చర్యలు తీసుకోవాలి

● గురజాలలో కొడాలినాని దిష్టిబొమ్మ దగ్ధం



గురజాల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి కుటుంబ సభ్యులపై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ గురజాల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. కొడాలి నాని దిష్టిబొమ్మను దగ్ధం చేసి, నానిపై చర్యలు తీసుకోవాలని పోలసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాచేపల్లిలో కొడాలి నాని దిష్టిబొమ్మ దగ్ధం

● చర్యలు తీసుకోవాలని టీడీపీ శ్రేణుల ఫిర్యాదు



దాచేపల్లి: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడివాడ ఎమ్మెల్యే నానిపై చర్యలు తీసుకోవాలని దాచేపల్లిలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. దాచేపల్లి మండల మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొడాలి నాని దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నారాయణపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి దాచేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి పట్టణ మరియు మండల కన్వీనర్లు మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ,వార్డు స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు, టౌన్ మరియు మండలంలోని అన్ని వార్డులకు, గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# హద్దు మీరితే సహించేది లేదు : ఘంటా మురళి

● కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ శ్రేణుల నిరసన



చింతలపూడి: హద్దుమీరి నువ్వు ప్రవర్తిస్తే మేము పద్దతి తప్పవలసి ఉంటుందని, తెదేపా సైన్యం రోడ్లపైకి వస్తే, ఆ తుఫాన్ గాలికి నాని లాంటి చిల్లర నాయకులు కొట్టుకుపోవడం ఖాయమని, కొడాలి నాని ఖబడ్దార్ జాగ్రత్త అంటూ చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ హెచ్చరించారు. టీ కప్పులు కడిగే స్థాయి నుంచి ఈ స్థాయికి నువ్వు రాగలిగావు అంటే అది చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ పెట్టిన బిక్షే అనే విషయాన్ని మర్చిపోవద్దని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్‌లపై కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ... సోమవారం కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ ఆధ్వర్యంలో తడికలపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకోవాలని, రాజకీయ బిక్ష పెట్టిన చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయటం, తల్లి పాలు తాగి తల్లి రొమ్ము గుద్దినట్టుగా ఉందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తూతా లక్ష్మణరావు, ఘంటా సుధీర్ బాబు, కొయ్యగురా వెంకటేష్, జుజ్జూరి బాబ్జీ, మెరుగు సుందరరావు, దొడ్డాకుల గంగాధరరావు, పసుమర్తి పార్థసారథి, గోరింక దాసు, బొప్పన అంజియ్య, బొంతు వెంకటేశ్వరరావు, మన్యం దుర్గారావు, వేముల హనుమంతు, నెక్కలపూడి మల్లిఖార్జునరావు, సీరిగి బత్తుల నాగరాజు, మముదూరి మహంకాళి, బొబ్బిలి డాన్ దివాకర్, బలుసు సాయి, కొప్పిసెట్టి చిన్న, పాకలపాటి రవి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కొడాలి కన్నతల్లే అసహ్యించుకుంటోంది



కళ్యాణదుర్గం: కొడాలి నాని వ్యాఖ్యలను ఆయన కన్నతల్లే అసహ్యించుకుంటోందని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆగ్రహం చేశారు. కుప్పం సంఘటనకు నిరసనగా కుందుర్పి మండల కేంద్రంలో ఒక్కరోజు అన్నా క్యాంటీన్ నిర్వహణ సందర్భంగా మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కొడాలి నాని దిష్టిబొమ్మ దగ్ధం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరారు. వారికి మాదినేని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : జితేంద్ర గౌడ్



గుంతకల్లు: రానున్న ఎన్నికలు అందరికి ఎంతో కీలకమని, ఇప్పటినుంచే గ్రామాల్లో, వార్డులలో నేతల మధ్య ఉన్న చిన్న చిన్న విభేదాలు పక్కన పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆర్. జితేంద్రగౌడ్ శ్రేణులకు సూచించారు. గుంతకల్లు నియోజకవర్గంలో బూత్ కమిటీ పనితీరు, ఓటర్ వెరిఫికేషన్, కొత్త ఓటర్ల నమోదు చేయించాలన్నారు, సభ్యత్వ నమోదులో మన చాలా వెనుకబడి ఉన్నామని, కొత్త సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. సోమవారం జితేంద్రగౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కమిటీ సభ్యుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన కుమార్ గౌడ్ మాట్లాడుతు 17సంవత్సరాలు నిండిన ప్రతికొక్కరు కొత్త ఓటు నమోదు చేయించాలనీ, ఓటర్ కార్డుకు ఆధార్ నెంబర్ అనుసంధానం చేయించాలని, అధికార పార్టీ వారు వాలంటరీల చేత టీడీపీ సానుభూతి పరులు ఓట్లు తొలగిన్నా, దొంగ ఓట్లు ఎక్కించేందుకు ప్రయత్నిస్తున్నారని మనం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎదుర్కొనేందుకు మండల స్థాయి కమిటీలకు మరియు జితేంద్ర గౌడ్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కమిటీలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంగోలులో కొడాలి నాని శవయాత్ర



ఒంగోలు: టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులపై కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఒంగోలు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు సూచన మేరకు ఒంగోలు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని దిష్టి బొమ్మకి చెప్పులు దండ వేసి కార్యాలయం బయట ప్రధాన రహదారి వరకు శవయాత్ర నిర్వహించారు. అనంతరం దహన సంస్కారాలు జరిపారు.

# కొడాలినానిపై అనంతలో తెలుగు మహిళల ఫిర్యాదు



అనంతపురం అర్బన్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొడాలి నానిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అనంతపురం నగరంలోని ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడుని కలిసి తెలుగు మహిళా నేతలు ఫిర్యాదు చేశారు. నాని లాంటి వ్యక్తులను సభ్యసమాజానికి దూరంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ మదమంచి స్వరూప, తెలుగు మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి వాల్మీకి ప్రియాంక, తెలుగు మహిళ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి లక్ష్మీదేవి, తెలుగు మహిళ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి అంచల రంగమ్మ, రూరల్ మండలం తెలుగు మహిళ కార్యదర్శి రామాంజనమ్మ, తదితర తెలుగు మహిళ నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది..

# విద్యాగ్రహ దీక్షకు పోలీసులు అనుమతివ్వాలి



- అనంతపురం కలెక్టరేట్ వద్ద టీఎన్ఎస్ఎఫ్ నేతల దీక్ష

అనంతపురం: జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ వర్తింపజేయాలని, పేదలకు ఉచిత విద్యను అందించాలని, పాఠశాల విలీన ప్రక్రియను సంబంధించిన జీవోలు 84 ,85 ,117, 128 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపడుతున్న విద్యాగ్రహ దీక్షలకు పోలీసులు అనుమతివ్వాలని అనంతపురం నేతలు డిమాండ్ చేశారు. ఆనాడు పాదయాత్రలు జగన్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ ద్వారా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ నెరవేర్చాలని స్థానిక టవర్ క్లాక్ దగ్గర టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు ధనుంజయనాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు బండి పరుశురాం, సురేష్ కురబ, జిల్లా నాయకులు కురుగుంట మనోజ్, బి సుధాకర్, శివ యాదవ్, అంకె గంగాద్రి, శివ, పునీత్, అరవింద్ మోహన్, మనోజ్, గోపాల్ జగదీష్, సుమంత్ రాయల్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల మహాపాదయాత్రకు తంగిరాల సౌమ్య సంఘీభావం




అమరావతి: అమరావతి రైతులు చేపట్టిన మహా పాదయాత్ర 2.0కు పెనుమాక వద్ద రైతులను కలిసి వారి యాత్రకు నందిగామ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సంఘీభావం తెలియజేశారు. అమరావతిపై అధికార పార్టీ పెద్దలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు, రాజధాని ఆవశ్యకతను రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు అమరావతి ప్రాంత రైతులు మహా పాదయాత్ర 2.0కు శ్రీకారం చుట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడికక్కడ ఈ అమరావతి ఉద్యమ అణచివేతకు మొదటి నుంచి ఆటంకాలు సృష్టిస్తూనే ఉందన్నారు. ఈ అమరావతి ఉద్యమంలో ఎంతో మంది రైతులు తమ ప్రాణాలను కోల్పోయారని, అమాయకులైన వారిపై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి సామాన్య ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురి చేయాలని చూసిందని, అయినా అమరావతి రైతులు మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నారని అన్నారు. అమరావతిని సాధించేందుకు రైతులు పడుతున్న కష్టాన్ని అభినందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో పిఠాపురంలో బాదుడే బాదుడు



పిఠాపురం: జగన్‌రెడ్డి పాలనలో పేదలు మరింత పేదలుగా మారిపోతున్నారని పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యాఖ్యానించారు. సోమవారం కొత్తపల్లి మండలం కొనపాపపేట గ్రామంలో నిర్వహించిన బాదుడే-బాదుడు కార్యక్రమంలో వర్మ పాల్గొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు తెలియజేసేలా రూపొందించిన ప్రత్యేకంగా రూపొందించిన బాదుడే బాదుడు కరపత్రాలు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. వైసీపీ ఎమ్మెల్యే నియోజవకర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం సైతం అమలు చేయలేదని, తట్టెడు మట్టి పోసిన పాపనాపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, కోర్ని రమణ, కోర్న్ శ్రీను, సురాడ శ్రీను, పల్లెటి శ్రీను, గంపల తతరావు, ఏరిపిలి మరయ్య , కొరలియ, బేసుగు సుబ్బారావు,కొండల గంగరాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


వైసీపీ కండువా వేసుకో!
దర్జాగా నేరాలు చేసుకో!!
ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో
చంద్రగిరి మండలం
వైసీపీ నేత నాగభూషణం అరెస్టు
నేరగాడి చేత, నేరగాళ్ల కోసం పుట్టిన పార్టీ వైసీపీ
నేరగాళ్ళకి డ్రెస్ కోడ్‌గా మారిన వైసీపీ కండువా